Email : telanganaveenaofficial@gmail.com
Title Code : 12280

# తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

సంపుటి :1 | సంచిక: 135 | హైదరాబాద్ | శుక్రవారం | 26 -01 - 2024 | పేజీలు: 8 | రూ.4/-






## ఓటు వేయకుంటే చనిపోతానని అభ్యర్థి చెప్పడం సరికాదు: గవర్నర్

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సాధారణ సౌరుడిని అసాధారణ శక్తిగా చేసేదే ఓటు హక్కు అని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. జెఎన్‌టియులో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఓట్ పుస్తకాన్ని గవర్నర్ తమిళిసై ఆవిష్కరించారు. యువతి అఖిలకు గుర్తింపు కార్డు అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాల్లో మరిన్ని వసతులు కల్పించాలని, ఎన్నికల రోజు ఇచ్చే సెలవు ఓటు వేసేందుకు మాత్రమేనని, విహార యాత్రలకు వెళ్లేందుకు కాదన్నారు. ఓటు వేయడం మనందరి బాధ్యత, హక్కు అని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి అండగా ఉండడం తన బాధ్యత అని తమిళిసై స్పష్టం చేశారు. విదేశాలకు వెళ్లేందుకు వీసా కోసం లైన్‌లో ఉంటారని.. అలాగే ఓటు కోసం లైన్‌లో ఉండాలని సూచించారు. అభ్యర్థులను పూర్తిగా విశ్లేషించిన తరువాత ఓటు వేయాలని సలహా ఇచ్చారు. ఓటు వేయకుంటే చనిపోతానని ఓ అభ్యర్థి చెప్పడం సరైన పద్ధతి కాదని చురకలంటించారు. ఎన్నికలను ప్రభావితం చేసే అభ్యర్థుల వ్యాఖ్యలపై ఇసి చర్యలు తీసుకోవాలన్నారు.వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. స్కిట్‌లో భాగంగా కొడిమ్యాల కెజిబివి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. వికారాబాద్ జిల్లా కోటపల్లి విద్యార్థులకు ద్వితీయ బహుమతి అందజేశారు. భూపాలపల్లి, ఆసిఫాబాద్ కలెక్టర్ల, పలువురికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర తమిళిసై, సిఇఒ వికాస్ రాజ్, తదితరలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు లేవ్.. మోడీ అచ్చే దిన్ నయ్.. ధరలు మండిపోతున్నాయ్

### - కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** మోడీ పాలనలో ఉద్యోగాలు లేవు.. అచ్చే దిన్ నయ్.. దేశంలో ధరలు మండిపోతున్నాయని.. ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ బూత్ లెవల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సంధ్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి బూత్ లెవల్ కార్యకర్తలే బలమని.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాహుల్ గాంధీతో పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యర్తల కృషితోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కార్ బాగా పనిచేస్తుచేస్తోందని.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను రేవంత్ సర్కార్.. 100 రోజుల్లో నెరవేరుస్తుందని చెప్పారు.మోదీ సర్కార్ ప్రకటనలు తప్ప.. పనులు మాత్రం జరగడం లేదన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని మోడీ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. నల్లధనంపై ఇచ్చిన హామీని మోడీ మర్చిపోయారని విమర్శించారు. బిజెపి యేతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టేందుకు మోడీ, అమిత్ షాలు కుట్రలు చేస్తున్నారని ఖర్గే అన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీ పదవి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలను గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ గురువారం ప్రకటించారు. ఎమ్మెల్సీలుగా ప్రొ. కోదండరామ్, అమరుల్లా ఖాన్ నియమకం అయ్యారు. రాజ్ భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేయగా.. గవర్నర్ నేడు ఆమోదించారు. అటు టీఎస్ పిఎస్సి ఛైర్మన్‌గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డి నియామకం అయ్యారు. మహేందర్ రెడ్డి నియామకానికి గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు.

## నేను మేస్త్రీనే.. తెలంగాణను పునర్మించే మేస్త్రీని: సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఫిబ్రవరి నెలాఖరు వరకు రైతుల ఖాతాల రైతు భరోసా ద్వారా నగదు జమచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ కార్యకర్తల బూత్ లెవల్ సమావేశ సభ నిర్వహించారు. ఈ సంరద్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తాను మేస్త్రీనే.. తెలంగాణను పునర్మించే మేస్త్రీని అన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం.. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాలేదు.. హామీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని.. మరి, వాళ్లు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రెండు హామీలను ఇప్పటికే అమలు చేశామని.. ఫిబ్రవరి మొదటి వారంలో మరో రెండు హామీలను అమలు చేస్తామని చెప్పారు.అవినీతి పరులను, కోటీశ్వరులను కెసిఆర్ రాజ్యసభకు పంపించారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఓడించామని.. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తరిమికొడదామని అన్నారు. పులి బయటకు వస్తుందని బిఆర్ఎస్ నేతలు అంటున్నారని.. పులి వస్తే బోనులో పెట్టి బొందపెడతామని సీఎం రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసేందుకు ఓటు వేయాలి: ప్రధాని



**తెలంగాణ వీణ/ఢిల్లీ:** దేశ ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసేందుకు అందరూ ఓటు వేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఓటర్ల దినోత్సవం భారత శక్తివంతమైన ప్రజాస్వామ్య పండుగ అని కొనియాడారు. 2047నాటికి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించే బాధ్యత అందరిపై ఉందన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశంలో మీ పేర్లను సువర్ణాక్షరాలతో చెక్కవచ్చునని మోడీ చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందడంతో పాటు సరైన దిశలో వెళ్లటానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఓటు అనేది అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఓటరుగా పేర్లు నమోదు చేసుకొని శక్తివంతమైన వ్యక్తిగా మారాలని, 25 ఏళ్ల తరువాత దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి దేశ ప్రజలకే ఉందన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి: కెటిఆర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** రైతు భరోసా ప్రారంభించామని పచ్చి అబద్ధాలు చెప్పినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. సిఎం దావోస్ వెళ్లి ప్రపంచ వేదిక పైన పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. అసలు ప్రారంభమే కానీ రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు డబ్బులు ఇస్తున్నట్లు చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపైన రేవంత్ రైతు భరోసా పేరుతో అబద్ధాలు చెపుతుంటే ఇక్కడ రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని మంత్రులు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. 'అంతర్జాతీయ వేదికల పైన అబద్ధం చెప్పినట్టు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. ఉన్న రైతుబంధు ఇవ్వని రేవంత్ రెడ్డి లేని రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే.

వివరాలు 2లో

## రాష్ట్ర ప్రగతే మా విజన్: శ్రీధర్ బాబు



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణ ప్రగతే మా విజన్ అని ఐటి శాఖ మంత్రి తెలిపారు. హెూ టల్ ఐటిసి కాకతీయలో సిఐఐ తెల ంగాణ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సద స్సును మంత్రి శ్రీధర్ బాబు ప్రార ంభించారు. శ్రీధర్ బాబు ప్రసం గించారు. గత ప్రభుత్వం చేపట్టని ప్రగతి పనులను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. మూడు దశాబ్దాలుగా స్థిరాస్తి రంగం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి గా ఉండా లన్నదే తమ లక్ష్యమన్నారు. దావోస్ పర్యటనలో మౌలిక వసతులపై కూడా చర్చించా మని, సుస్థిరమైన విధానంలో స్థిరాస్తి రంగం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. విధా నపరమైన నిర్ణయాల్లో పారిశ్రామికవేత్తల సహకారం అవసరమని శ్రీధర్ బాబు తెలియజేశారు.

## టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్‌గా మాజీ డిజిపి నియామకం



**తెలంగాణ వీణ/హైదరాబాద్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియామక మయ్యారు. మహేందర్ రెడ్డి నియామకాన్ని రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆమోదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టీఎస్‌పీఎస్సీ ఛైర్మన్ తోపాటు బోర్డు సభ్యులు కూడా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వారి రాజీనామాలను గవర్నర్ అమోదించడంతో ప్రభుత్వం కొత్త ఛైర్మన్, సభ్యులను నిమించింది. ఛైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డితోపాటు బోర్డు సభ్యులుగా రిటైర్డ్ ఐఏఎస్ అనిత రాజేంద్ర, పాల్వాయి రజనీ కుమారి, అమీర్ ఉల్లాఖాన్, యాదయ్య, వై రాంమోహన్ రావులను కాంగ్రెస్ సర్కార్ నియమించింది.



## ప్రతీ పోలీస్ స్టేషన్ లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు..



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** సుప్రీంకోర్టు ఊహించని ఆదేశాలు జారీ చేసింది.ప్రతీ పోలీస్ స్టేషన్ల లోను సీసీ కెమె రాలను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదే శించింది. అన్ని పోలీస్ స్టేషన్ల లోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దేశం లోని అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ఎన్ని మాటలు చెప్పినా సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్లలో దారుణమైన అనుభవాలు ఎదురవు తున్నాయి. అధికారం ఉన్న వారికి.. డబ్బులు ఉన్న వారికి పోలీ సులు కొమ్ముకాస్తూ.. సామాన్యులపై ఉక్కుపాదం మోపుతు న్నారనే ఆరోపణలు మాత్రం పోవటం లేదు. కొన్ని పీఎస్ లు ఏకంగా సెటిల్ మెంట్లకు అడ్డాగా మారుతున్నాయి. లాకప్ డెత్, బెదరింపులు, వసూళ్లు, అక్రమార్కులకు అండదం డగా ఉంటున్నారనే ఆరోపణలతో ఆ వ్యవస్థపై నమ్మకం లేని పరిస్థితి నెలకొంది. కొన్ని స్టేషన్ లలో మాటల్లో చెప్పలేని ఘోరాలు కూ డా జరగుతున్నాయి. ఇలా పీఎస్ లలో జరిగేది ప్రతీదీ పారద ర్శకంగా ఉండాలనే ఉద్ధేశ్యంతో, తద్వారా సామాన్యులకు న్యా యం జరగాలనే యోచనతో పీఎస్ల విషయంలో సుప్రీం కోర్టు జూలు విదిలించింది. అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయా రాష్ట్రాల సీఎస్ లకు ఆదేశాలు జారీ చేసింది.దీనికి సంబంధించి పనులు ఎంత వరకూ జరిగాయో తమకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కూడా ఆదేశించింది.

## మాజీ సీఎం కేసీఆర్‌పై కేసు నమోదు చేయండి: హైకోర్టు

**తెలంగాణ వీణ/హైదరాబాద్ :**బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వం కోకాపేటలో 11 ఎకరాల స్థలం కేటాయింపు విషయంలో ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌పై కేసు నమోదు చేయాల్సిందిగా గురువారం హైకోర్టు ఆదేశించింది. అప్పటి రెవెన్యూ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్రధాన కార్యదర్శిపైనా కేసులు నమోదు చేయాలంటూ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించింది. తదుపరి విచార ణను మరో పిటిషన్ (నెం. 45/2024) తో అటాచ్ చేస్తున్నట్లు డివిజన్ బెంచ్ క్లారిటీ ఇచ్చింది. ఈ భూమి లావాదేవీలతో సంబంధం ఉన్న రెవెన్యూ శాఖ అధికారులను కూడా జవాబుదారీ చేయాలంటూ బెంచ్ నొక్కిచెప్పింది. కోకాపేటలో (సర్వే నెం. 239, 240) బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం 11 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ గతేడాది ఒక మెమో (నెం. 12425) లాండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుంచి జారీ అయింది. ఈ ఉత్తర్వుల మేరకు రంగారెడ్డి జిల్లా అప్పటి కలెక్టర్ ఒక్కో ఎకరానికి రూ. 3.42 కోట్ల చొప్పున మార్కెట్ విలువ ప్రకారం మొత్తం 11 ఎకరాలకు రూ. 37.53 కోట్ల మేర ధరను ఫిక్స్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కానీ ఈ భూమి ధర మొత్తం రూ. 1100 కోట్ల మేర ఉంటుందని, అతి చౌకకు బీఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టడాన్ని సవాలు చేస్తూ వెంకట్రామిరెడ్డి దాకలు చేసిన ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ వెంకట్రా మిరెడ్డి గతంలో హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఈ పిటిషన్‌ను గురువారం విచారించి పై ఉత్తర్వులు ఇచ్చింది. ఈ పిటిషన్‌పై గతంలో విచారణ జరగ్గా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తరఫున హాజరైన న్యాయవాది గతేడాది ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సీసీఎల్ఏకు లేఖ రాశానని మే 16న కోర్టుకు వివరిం చారు. సీసీఎల్ఏ సైతం ఈ భూమి విషయంలో తెలంగాణ స్టేట్ లాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీకి లేఖ రాసిందని, పరిశీలన అనంతరం సానుకూలంగా సిఫారసు చేసిందని గుర్తుచేశారు. ఈ లావాదేవీలకు కొనసాగిం పుగా హెచ్ఎండీఏ సైతం 11 ఎకరాలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. తాజా విచారణలో చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ పిటిషనర్ తరఫునా, బీఆర్ఎస్ తరఫునా హాజరైన న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని పార్టీ అధినేత, అప్పటి ప్రధాన కార్యదర్శి, అప్పటి రెవెన్యూ సెక్రటరీ, బాధ్యులైన మరికొద్దిమంది రెవెన్యూ అధికారులపై కేసులు నమోదు చేయాలంటూ ఏసీబీ డైరెక్టర్ జనరల్‌కు ఆదేశాలు ఇచ్చింది.

## తెలంగాణలో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు




**తెలంగాణ వీణ/హైదరాబాద్:** తెలంగాణలో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు చోటుచేసు కున్నాయి. రంగారెడ్డి జిల్లా నార్సింగిలో బైక్‌ను కారు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ కారు వదిలి పారిపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మేడ్చల్ జిల్లా మూడు చింత లపల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్కూల్ బస్సును లారీ ఢీకొట్టడంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అత డిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించినట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది కేవలం ఢిల్లీ పర్యటనలు చేయడం మాత్రమే. తెలంగాణ పరిపాలన ఢిల్లీ నుంచి జరుగుతుందని ముందే చెప్పినం ప్రస్తుతం అదే జరుగుతుంది.రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూనే ముఖ్యమంత్రికి కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకు కడుతున్నారు. ఉన్న క్యాంపు కార్యాలయాన్ని పక్కనపెట్టి కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలి. కేవలం భేషజాల వల్లనే రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ వాడలేదు. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా కొత్తవి కట్టుకుంటాపోతే ఎట్లా? అవసరం లేని భవనాలు కట్టడానికి రేవంత్ రెడ్డికి డబ్బులు వస్తున్నాయి కానీ రైతుబంధుకు నిధులు వేయడానికి రావట్లేదు. ఒకప్పుడు ప్రభుత్వ సలహాదారులు వద్దు అంటూ గతంలో కోర్టులో కేసు వేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు రాజకీయ నిరుద్యోగులను సలహాదారులుగా నియమించుకుంటున్నారు. ప్రభుత్వాన్ని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపైన ఉపముఖ్యమంత్రి భట్టి మాటల దాడి చేశారు. తాజాగా భట్టి ఒక సమావేశంలో ఇదే తీరుగా మాట్లాడారు. అంతర్జాతీయ సంస్థలు, మల్టి నేషనల్ కంపెనీల వలన సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగ, ఉపాధి కల్పన భూతద్దం వెతికి చూసిన కనిపించవు అంటూ ఉపముఖ్యమంత్రి భట్టి ఒకవైపు మాట్లాడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం ఆదే అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాల కుదురుచుకుంటున్నారు.మరి భట్టి విక్రమార్క ఎంఎన్‌సి కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్న రేవంత్‌రెడ్డిపైన మాట్లాడుతున్నారా భట్టి చెప్పాలె. భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చూస్తుంటే రేవంత్‌రెడ్డి దావోస్ ఎందుకు పోయింర్డో చెప్పాలని ప్రశ్నించినట్లు ఉంది. ఇది ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపైన ఉప ముఖ్యమంత్రి భట్టి చేసిన మాటల దాడి లెక్క ఉంది. పది సంవత్సరాలపాటు అదానీని రాష్ట్రానికి వస్తామన్న రానివ్వలేదు. ఆదానీ పెట్టుబడులు మోడీకే లాభం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఈరోజు ఒప్పందం ఎలా చేసుకున్నారో చెప్పాలి. ఒకవైపు రాహుల్ గాంధీ, అదానీని తిడుతుంటే ఇక్కడ రేవంత్ రెడ్డి మాత్రం ఆయనతో ఒప్పందం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక ముఖ్యమంత్రిని ఐదు సంవత్సరాలు కొనసాగించిన చరిత్ర లేదు. ఒకాయన నేనే నెంబర్ 2 అంటాడు. ఉప ముఖ్యమంత్రి భార్య మాత్రం మిగతా లీడర్లని పారాషూట్ లీడర్లు అంటుంది. ఇంకోయాన నా మాటనే చెల్లుతుంది అంటారు. ఇట్లా అనేక వైరుధ్యాల మధ్యన ఈ ప్రభుత్వం కొనసాగుతుంది.కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఎన్ని రకాల దృష్టి మరలచే ప్రయత్నాలు చేసినా 420 హామీల అమలు చేసేలా వెంటాడుతాం. గతంలో నేను దావోస్ పోయినప్పుడు స్విస్ బ్యాంకులో డబ్బులు దాచుకున్నామంటూ విమర్శలు చేశారు. మరి గతంలో మాట్లాడిన ఉత్తమకుమార్‌రెడ్డిలాంటోళ్లు దావోస్ బోగస్ అనే విషయం పైన ఇప్పుడు మాట్లాడాలి' అని కెటిఆర్ డిమాండ్ చేశారు.పార్లమెంట్ స్థానాల వారీగా సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తిపార్లమెంట్ స్థానాల వారీగా సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని వెల్లడించారు. త్వరలో 30,000 మంది సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. 14 అసెంబ్లీ స్థానాలను స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయామని తెలిపారు. మొన్న జరిగిన పార్లమెంటు సన్నాహక సమావేశంలో మంచి ఫీడ్ బ్యాక్ కార్యకర్తల నుంచి వచ్చిందని చెప్పుకొచ్చారు. పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి సూచనలు ఇచ్చారని వెల్లడించారు. గతంలో జరిగిన కార్యక్రమాలపైన కూడా విమర్శనాత్మకమైన ఫీడ్ బ్యాక్ ఇచ్చారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కూడా క్షేత్రస్థాయి నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు. కొత్త ప్రభుత్వం పైన స్వల్ప కాలంలోనే పలు వర్గాల నుంచి విపరీతమైన వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలన్న వాళ్ళకి, ప్రతిపక్షాలు చెప్పే మాటలు వినే సహనం కూడా ఉండాలని సూచించారు.రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టాలన్నటువంటి మాటలు ప్రజలను మనసులు గాయపరుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోకి అధికారంలోకి వచ్చేందుకు చెప్పిన మాటలను ప్రధాన ప్రతిపక్షంగా గుర్తుచేస్తున్నామని వెల్లడించారు. ఈరోజుకు కూడా రెండు ఎకరాలకు మించి రైతుబంధు పడడం లేదని గుర్తు చేశారు. 9 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్న వారికి పార్టీ తరఫున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఉన్న లక్షల మంది ఆటో డ్రైవర్ల సమస్యల పైన పార్టీ తరఫున మాట్లాడదాం, వారి సమస్య లపైన ప్రధాన ప్రతిపక్షంగా గొంతు విప్పుతామని వెల్లడించారు. ఇంత స్వల్పకాలంలో అనేక వర్గాలను దూరం చేసుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రయోజనాలను శాశ్వతంగా తాకట్టుపెట్టేలా కెఆర్ ఎంబి అంశం పైన ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. ఈ వ్యవహారం పైన శాసనసభలో చర్చించాల్సి ఉందని, అఖిల పక్షాన్ని వేయాల్సిందన్నారు. ఇలాంటి అన్ని అంశాల పైన కచ్చితంగా ప్రతిపక్షంగా మాట్లాడుతామని స్పష్టం చేశారు. కృష్ణ బేసిన్‌లో ఉన్న ప్రజల ప్రయోజనాలను కేంద్రంకు తాకట్టు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.కొత్తగా వచ్చినామని చెప్పున్న ప్రభుత్వం మరి అడ్డగోలుగా ఎందుకు నిర్ణయాలు తీసుకుంటుందో చెప్పాలన్నారు. ఫార్మాసిటీ రద్దు, ఎయిర్‌పోర్టు మెట్రో రద్దు పైన ఏం జరిగిందో ప్రజలకు చెప్పాలి, కనీసం కేబినెట్ సమావేశంలో కూడా చర్చించినట్టు లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన ఇంతటికీ కీలకమైన అంశం పైన ఏం జరిగిందో ప్రజలకు వివరించాలని సూచించారు. మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తునక లెక్క కాంగ్రెస్‌కు అప్పగించామని స్పష్టపర్చారు. కొంత సమయం ఇద్దామని కెసిఆర్ చెప్పారు కానీ. అడ్డగోలుగా తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పైన మాట్లాడక తప్పడం లేదన్నారు. రెండు జాతీయ పార్టీలు కెసిఆర్ పైన కుట్ర పనేందుకు జతకట్టాయని ఆరోపించారు. రానున్న లోక్సభ ఎన్నికల్లోను ఈ రెండు పార్టీలు కుమ్మక్కై ఎన్నికల్లో కొట్లాడుతాయని, అందులో భాగంగానే బండి సంజయ్ మాట్లాడుతున్నా రన్నారు. అందులో భాగంగానే రేవంత్ రెడ్డి కూడా ఆదానితో జతకట్టారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి పక్కన పెట్టిన విషయం ప్రజలకు తెలవకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ పనులకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. నిరుద్యోగ భృతి పైన భట్టి విక్రమార్క అసెంబ్లీలో తప్పుడు మాట చెప్పారన్నారు.రాష్ట్రంలో బెల్టు షాపులు ఎత్తేస్తామని చెప్పినా కాంగ్రెస్ పార్టీ ఈరోజు ఎలైట్ బార్లు పెడతామంటోందని తెలిపారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరానికి నీళ్లు రాలేదంటూనే కొండ సురేఖ నిన్న లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చినామని చెబుతోందని గుర్తు చేశారు. పంటకు 500 బోనస్ మద్దతు ధర ఇస్తారా ఇవ్వరో చెప్పాలి అని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే జీవోలు ఇవ్వండని డిమాండ్ చేశారు. వంద రోజుల హామీలపైన అమలు ఇచ్చిన వాటిపైన జీవోలు ముందే ఇవ్వండన్నారు. 6 గ్యారంటీల్లో ఉన్న 13 హామీల అమలుపైన వెంటనే జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కోటి 57 లక్షల మంది 2500 ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. హామీల అమలుపైన చేతులెత్తేస్తే ప్రజలు నిలదీస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కొట్లాడేందుకు సంసిద్ధంగా ఉన్నామని స్పష్టపర్చారు. శుక్రవారం పార్లమెంటరీ పార్టీ సమావేశం పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ఆధ్వర్యంలో ఉన్నదన్నారు. శనివారం పార్టీ మైనార్టీ విభాగం సమావేశం ఉందని తెలిపారు. ప్రస్తుతం సర్పంచుల పాలన కాలంలో నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలు మౌలిక వస్తువులను వెంటనే ప్రారంభిం చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఇంఛార్జీల పేరిట గ్రామాలలో నడిపించే కంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కరీంనగర్‌కు చేసిన పనులెంటో వివరించాలని, బండి సంజయ్ చెప్పిన అంశాల పైన మా సీనియర్ నాయకులు వినోద్ తో కరీంనగర్లో ఎక్కడ చర్చకు వస్తారో చెప్పాలి అని కెటిఆర్ సవాల్ విసిరారు.

## కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది: కవిత



**తెలంగాణ వీణ/జగిత్యాల:** తెలంగాణలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. జగిత్యాల సబ్‌జైలులో హబ్సీపూర్ సర్పంచ రాజేశ్వర్ రెడ్డిని ఎంఎల్‌సి కవిత పరామర్శించారు. మెట్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో ఎంఎల్‌సి కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తోందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో మహిళలు, విద్యార్థులు, రైతులకు రక్షణ కరువైందని విమర్శలు గుప్పించారు. జీవన్ రెడ్డి క్షకపూరిత చర్యలు పాల్పడితే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కవిత హెచ్చరించారు. ప్రజల కోసం జీవన్ రెడ్డి పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కానీ ఇతర పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని, చట్ట పరంగా ఎదుర్కొంటామని సవాల్ విసిరారు.గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధి బిఆర్ఎస్ పాలనలో జరిగిందని ప్రశంసించారు. తమ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నామని తెలిపారు. యూనివర్సిటీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆడపిల్ల జట్టును మహిళ పోలీసులు లాగిన సంఘటనను కవిత ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఖాకీల రాజ్యం నడుస్తోందని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్, ఖాకీలపై పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చి హామీలు ప్రజలకు చేరే వరకు పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు.

## అధికారం కోల్పోయినా కేటీఆర్‌కు అహంకారం తగ్గలే : మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** అధికారం కోల్పోయినా కేటీఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఎల్బీ స్టేడియం బూత్ లెవల్ మీటింగ్‌లో ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. కేటీఆర్ పదే పదే కరీంనగర్ జిల్లాలో గెలిచిన తనపై, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంలపై బట్టలు విప్పుతానని విమర్శలు చేస్తున్నాడని ఆరోపించారు. ఆయనకు అంత ఆసక్తి ఉంటే స్వయంగా తామే విప్పి చూపిస్తామని పొన్నం చురకలు అంటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు గెలిస్తే కేటీఆర్ ఓర్చుకోలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలంటే అంత అలుసా.. అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలపై విచారణ జరుగుతోందని, త్వరలోనే అందరి లెక్కలు తేల్చుతామని హెచ్చరించారు. ఇక కవితకు కొత్తగా బీసీలపై ప్రేమ వచ్చిందని, పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జ్యోతిరావ్ పూలే విగ్రహం పెట్టాలని ఎందుకు సోయి రాలేదని మండిపడ్డారు. కేసీఆర్ ఫ్యామిలీ దొంగ జిమ్మిక్కులను ప్రజలంతా గమనిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ పాతి పెడతారని నొక్కి చెప్పారు.

## రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త.. రైతు భరోసాపై కీలక ప్రకటన



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఆరు గ్యారంటీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ లీడర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండ్రోజుల్లోనే రెండు గ్యారంటీలు అమలు చేశామని గుర్తుచేశారు. ఫిబ్రవరి రెండో వారంలో మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించారు. అంతేకాదు.. ఫిబ్రవరి నెలఖరు వరకు రైతుభరోసా ద్వారా నగదు అందిస్తామని హామీ ఇచ్చారు. పదే పదే బీఆర్ఎస్ నేతలు చేస్తున్న మేస్త్రీ కామెంట్స్‌పై రేవంత్ రెడ్డి స్పందించారు.'అవును నేను మేస్త్రీనే. తెలంగాణను పునర:నిర్మించే మేస్త్రీని' అని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లకే ఓటు, యువతకు కంప్యూటర్లు పరిచయం చేసింది రాజీవ్ గాంధీనే అన్నారు. కాంగ్రెస్ దేశం కోసం పోరాడినప్పుడు.. ఈ బీజేపీ పార్టీ ఎక్కడ ఉందన్నారు. మీ నాయకులు ఎవరైనా దేశం కోసం ప్రాణాలు ఇచ్చారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ దేశం కోసం బీజేపీ చేసిన త్యాగాలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

## మోడీని ఓడించి.. రాహుల్ గాంధీని ప్రధానిని చేయాలి: సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ వీణ/హైదరాబాద్:** కాంగ్రెస్ కార్యకర్తల శ్రమతోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ కార్యకర్తల బూత్ లెవల్ సమావేశ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పాదయాత్రతోనే కర్ణాటక, తెలంగాణలో కాంగ్రెస్ గెలిచిందన్నారు. తనకు పదవి, హెూదా కాంగ్రెస్ కార్యకర్తలు ఇచ్చినవే అని చెప్పారు. 18ఏళ్ల యువత ఈరోజు ఓటు వేస్తున్నారంటే దానికి కారణం.. రాజీవ్ గాంధీ.. ఆయన వీరమరణం పొందినా.. సోనియా గాంధీ జనం కోసం ముందుకొచ్చారని చెప్పారు.సంక్షభంలో ఉన్న దేశానికి సోనియా గాంధీ స్థిరత్వాన్ని తీసుకొచ్చారని సీఎం అన్నారు. ప్రధాని, రాష్ట్రపతి పదవులు చేపట్టే అవకాశం వచ్చినా.. సోనియా గాంధీ తీసుకోలేదన్నారు. ఎన్నో పదవులను ఆమె త్యాగం చేశారని అన్నారు. గాంధీ కుటుంబానికి సొంత ఇళ్లు కూడా లేదని అన్నారు. రాష్ట్రంలో ఎలాగైతే కష్టపడి పార్టీని గెలిపించామో.. లోక్ సభ ఎన్నికల్లోనూ కాంగ్రెస్ ను గెలిపించాలని చెప్పారు. మోడీని ఓడించి.. రాహుల్ గాంధీని ప్రధానమంత్రిని చేయాలని సీఎం రేవంత్ రెడ్డి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.

# దేశ భవిష్యత్తు యువ ఓటర్లపైనే : బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి

**- కండబలం, ధనబలం ప్రజాస్వామ్యాన్ని బలహీన పరుస్తోంది**

**- జాతీయ ఓటరు దినోత్సవంలో బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురంధేశ్వరి - కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జాతీయ ఓటర్ల దినోత్సవం**

**తెలంగాణ వీణ/గుంటూరు :** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశం భారత్ అని బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందేశ్వరి అన్నారు. గురువారం స్థానిక కెఎల్ డీమ్డ్ యూనివర్శిటీలో జాతీయ ఓటర్ల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సదస్సుకు ముఖ్య అతిథిగా హాజరయిన ఆమె విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మనకు లభించిన ఓటు హక్కు ఎంతో శక్తివంతమైన ఆయుధమని అన్నారు. ముఖ్యంగా యువత ఓటర్లపైనే దేశ భవిష్యత్తు ఆధారాపడి ఉందని అన్నారు. యువత దేశం కోసం, రాష్ట్ర అభివృద్ధి కోసం ఆలోచించి మంచి నాయకులను తమ ఓటు ద్వారా ఎన్నుకోవాలని సూచించారు. యువత ఓటు హక్కు 2024 ఎన్నికల్లో దేశ భవిష్యత్తుని నిర్ణయిస్తుందన్నారు. యువతకు జాతీయ భావాలు ముఖ్యమన్నారు. అంతర్జాతీయ స్థాయిలో నేడు భారత్ కు ఉన్న ప్రతిష్ట ప్రధాన మంత్రి నరేంద్ర మోది వలననే సాధ్యమయిందన్నారు. దేశంలో ఉన్న నాలుగు ప్రాంతాల్లో సాంస్కృతిక, ఆర్ధిక అభివృద్ధికి కట్టుబడి నరేంద్ర మోది పాలన సాగిస్తున్నారని తెలిపారు. భారత పౌరులు గర్వించే విధంగా భారత దేశాన్ని విశ్వ గురు స్థానంలో నిలబెట్టడానికి నరేంద్ర మోడీ అనునిత్యం కృషి చేస్తున్నారని అన్నారు. నరేంద్ర మోది కృషితో అయోధ్యలో బాలరాముడికి ఐదు వందల సంవత్సరాల తరువాత ప్రాణ ప్రతిష్ట జరిగిందని గుర్తు చేశారు. ఇది దేశం గర్వించదగ్గ విషయమన్నారు. చరిత్ర లో సువర్ణాక్షరాలతో లిఖించే విధంగా నరేంద్ర మోడీ, అమిత్ షా, నడ్డాలు దేశం కోసం పాటు పడుతున్నారని అన్నారు. ఇటువంటి నాయకత్వం ఎల్లవేళలా దేశానికి అవసరమన్నారు. సరైన సమయంలో మనకు సరైన నాయకత్వం ఉందని సంతృప్తి వ్యక్తం చేశారు. స్వామి వివేకానంద ప్రసంగాలతో యువత స్ఫూర్తి పొందాలని సూచించారు. అతిపెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్ లో మొట్ట మొదటి సారి 1952లో ఎన్నికలు జరిగాయని గుర్తు చేశారు. నాటి ఎన్నికలకు భారత ఎన్నికల కమీషన్ కు ముఖ్య ఎన్నికల అధికారిగా సుకుమార్ సేన్ వ్యవహరించారన్నారు. దేశ వ్యాప్తంగా 35కోట్లమంది ఓటర్లు తమ టు హక్కును వినియోగించుకున్నారని అందుకు గాను 62కోట్లు బ్యాలెట్ పత్రాలు అవసరమయ్యాయని అన్నారు. నాడు దేశంలో అక్షరాస్యత 32శాతం ఉండగా 78 శాతం పోలింగ్ జరిగిందన్నారు. అయితే ఇప్పుడు అక్షరాస్యత శాతం పెరిగిందన్నారు. కాని పోలింగ్ శాతం మాత్రం 51.52 శాతానికి పడిపోయిందన్నారు. 140 కోట్ల జనాభా ఉన్న మన దేశంలో సగానికి పైగా ఓటు హక్కును వినియోగించుకోకపోవడం సరికాదన్నారు. గతంలో నీతివంతమయిన రాజకీయాలు ఉండేవన్నారు. కానీ నేడు రాజకీయ వ్యవస్థ కలుషితమయిందన్నారు. నేటి ఎన్నికలు కండ బలం, ధన బలం, కుల బలం మీద ఆధారపడ్డాయని అన్నారు. ఇది ప్రజాస్వామ్యానికి మంచిది కాదన్నారు. 2024లో ఎన్నికల ప్రక్రియ 30రోజుల్లో పూర్తి కానుందన్నారు. బిజెవైఎం రాష్ట్ర అధ్యక్షుడు మిట్టా వంశీ కృష్ణ మాట్లాడుతూ యువత స్టార్ట్ ప్ ఇండియా కు దిక్సూచి కావాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్శిటీ వైస్ చాన్సులర్ డాక్టర్ జి.పార్థసారథి వర్మ, వైస్ చాన్సులర్లు డాక్టర్ ఎవిఎస్.ప్రసాద్, డాక్టర్ ఎన్.వెంకట్ రామ్, రిజిస్ట్రార్ డాక్టర్ కె. సుబ్బారావు, విద్యార్థి సంక్షేమ విభాగాధిపతి డాక్టర్ సిహెచ్. హనుమంతరావు, మైనారిటీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు షేక్ బాజి, బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ, బిజెవైఎం నాయకులు మాధవ్, చైతన్య శర్మ,డాక్టర్ అభిరుచి మధు తదితరులు పాల్గొన్నారు

## మైనంపల్లి హనుమంత్ రావు పై చర్యలు తీసుకోండి: తెలంగాణ లోకాయుక్త

**తెలంగాణ వీణ/హైదరాబాద్:** మాజీ ఎంఎల్ఏ మైనంపల్లి హనుమంత రావు, అతని కుమారుడు మెదక్ శాసన సభ్యుడు మైనంపల్లి రోహిత్ రావు కుటుంబ సభ్యుల పై రామా రావు ఇమ్మానేని అనే సీనియర్ న్యాయవాది తెలంగాణ లోకాయుక్త లో గత యాడాది అక్టోబర్ నెలలో ఫిర్యాదు చేసిన సంగతి విదితమే, అట్టి ఫిర్యాదును విచారణ చేపట్టిన గౌరవ లోకాయుక్త గారు ఫిర్యాదుదారుడు తెలియచెప్పిన అవినీతి మరియు ఆదాయానికి మించిన ఆస్తులు మొదలగు విషయాలను పరిగణలోకి తీసుకొని, తెలంగాణ రాష్ట్ర విజిలెన్సు, ఎన్ఫోర్స్మెంట్ అధికారిని దర్యాప్తు చేపట్టి చర్యలు తీసుకోవలసిందిగ ఉత్తరువులు జారీ చేసింది.

## ఆడపిల్లలను రక్షించండి- ఆడపిల్లలకు చదువుచెప్పండి...

**- బాల్యవివాహాలను అరికడదాం...**

**- బేటీ బచావో-బేటీ పఢావో వర్క్ షాప్‌లో జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి వెల్లడి...**

**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** సమాజంలో బాలికలు ఎదుర్కొంటున్న అసమానతలు, వివక్ష పై ప్రజల్లో అవగాహన కల్పించాలని జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి తెలిపారు. గురువారం స్థానిక గిరిజన భవన్ లో బేటీ బచావో-బేటి పఢావో(ఆడపిల్లలను బతికిద్దాం- ఆడపిల్లలను చదివిద్దాం) వర్క్ షాప్ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ వర్క్ షాప్ ను జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి మాట్లాడుతూ భారతదేశంలో బాలికల సంక్షేమం కోసం వారి చదువులకోసం భారత ప్రభుత్వం ఏర్పాటు చేసిన బేటీ బచావో-బేటీ పఢావో పథకంపై అవగాహన కల్పించాలన్నారు. బాలికల సాధికారిత, సమాజంలో బాలికల సంరక్షణ హక్కులు, ఆరోగ్యం, విద్యా, భద్రత, సామాజిక ఎదుగుదల బాలికలకు బాలురతో సమాన హక్కులు, సమాన అవకాశాలు, బాలికలను గౌరవించడం, అన్ని రంగాల్లో బాలురతో సమాన అవకాశాలు ఇవ్వడం, ఆర్థిక సమానత్వం కల్పిన, సామాజిక భద్రత, బాల్యవివాహాలు మొదలగు అంశాలపై అవగాహన కల్పించే కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. బాల్య వివాహం నుండి బాలికలకు విముక్తి కల్పించాలని ఆడపిల్లల అభివృద్ధికి వారి సాంఘీక ఆర్థిక వికాసం కోసం అందరూ పాటుపడాలని స్త్రీలు అక్షరాస్యత కలిగియుండాలని లైంగిక వివక్షతకు గురవుతూ వారిని గుర్తించి వారికి మంచి భవిష్యత్ ఏర్పాటు చేయాలని అన్నారు. నేటి సమాజంలో మహిళలే పైచేయిగా ఉందని .విద్యలో ఉత్తీర్ణతలో బాలికలే ముందంజలో ఉన్నారని ,క్రీడలో,అలాగే ఆటో డ్రైవర్లగా మహిళలు రాణిస్తున్నారని తెలిపారు. గర్భంలో వున్న ఆడ శిశువుని అబార్షన్ చేయడం ద్వారా ప్రతి ఒక్కరూ తప్పుచేస్తున్నారని దీనిని అధికమించడానికి ప్రభుత్వ పరంగా స్కానింగ్ సెంటర్లలో లింగవివక్షతలేకుండా పురుష, మహిళ శిశువుల వివరాలను చెప్పకుండా చట్టం తీసుకువచ్చారని దీనిని అతిక్రమించిన వారిని చట్టప్రకారం చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రతి పాఠశాలలో ఏర్పాటుచేసే బేటి బచావో-బేటీ పఢావో, బాల్యవివాహాలు అరికడదాం అవగాహన కార్యక్రమం బోర్డులను జాయింట్ కలెక్టర్ లావణ్యవేణి ఆవిష్కరించారు. అలాగే బాల్యవివాహాల నిరోధించడానికి ప్రతి ఇంటికి బాల్యవివాహాల స్టిక్కర్లను అంటించడానికి సిద్ధం చేసిన స్టిక్కర్లను జాయింట్ కలెక్టర్ విడుదల చేశారు. భేటీ బచావో -బేటి పడావో పై ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ పిడి పద్మావతి, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, డిఇఓ శ్యామ్ సుందర్, జిల్లా బాలల సంరక్షణ అధికారి సిహెచ్ సూర్యచక్రవేణి, బాలల రక్షణాధికారి ఆర్.రాజేష్, శిశుగృహ మేనేజరు భార్గవి, సిడిపివోలు, మహిళలు, తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్‌ని విస్మరించడంపై దళిత నేతల ఆగ్రహం






**తెలంగాణ వీణ/ఏపీ ఏలూరు ఎస్సీ కార్పొరేషన్:**భారత రాజ్యాంగ నిర్మాత అయిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పట్ల పిసిసి ఏపీ ప్రెసిడెంట్ అయిన ఎం షర్మిల విస్మరించి వ్యవహరించాలని దళిత ఎస్సీ ఎస్టీ సంఘాల జిల్లా చైర్మన్ మాజీ టిఆర్ఎస్ అధికారి చాగంటి సంజీవ్ ఆగ్రహం వ్యక్తం చేస్తూ మాట్లాడారు జిల్లా కేంద్రమైన ఏలూరులో స్థానిక పాత బస్టాండ్ వద్ద జిల్లా స్థాయిలో దళితులు పెద్ద ఎత్తున నిరసన గురువారం నాడు చేపట్టారు ఆంధ్రప్రదేశ్ ఏలూరు జిల్లాలో ఏలూరు జిల్లాలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల పర్యటన జరిగింది అయితే పరిచోట్ల పిసిసి అధ్యక్షురాలు షర్మిల రాష్ట్రంలో ఏలూరు జిల్లాలోని పలు ప్రాంతాలలో పర్యటించి సమావేశాలు నిర్వహించారు దానిలో భాగంగా జల కేంద్రమైనటువంటి ఏలూరులో సందర్శన ఉంది అయితే అప్పటికే షర్మిల వస్తున్నారు అన్న సంగతి తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ నేతలు ప్రజా ప్రతినిధులు కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున పాత బస్టాండ్ సమీపంలో అంబేద్కర్ విగ్రహం వద్ద గుమ్మి గుడారు భారీ సంఖ్యలో దళితులు దళిత సంఘాల మహిళ నేతలు అందరు కూడా పెద్ద ఎత్తున అక్కడ సమావేశం అయ్యారు అటుగా వస్తున్న షర్మిల ఆ ప్రాంతంలో అంబేద్కర్ అని గౌరవించి పుష్పమాలతో సత్కరించి దళితుల ను ఉద్దేశించి ప్రసంగించాల్సిన షెడ్యూలు ఉందని అయితే ఆమె కనీసం అక్కడ ఆగలేదని ఆవేదన వ్యక్తం చేశారు కనీసం కారులో ఉండి కూడా బయటకు దిగలేదని ఇది దళితులను అవమానపరిచినట్లే అని దళిత నాయకులు పొంగులేటి రామారావు ఆవేదన వ్యక్తం చేశారు కాంగ్రెస్ పార్టీని నమ్ముకుని తరతరాలుగా దళితులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పట్ల ఎంతో అభిమానంతో ఎస్సీ ఎస్టీ కులాల అభిమానులు లక్షలాదిమంది ఎప్పటికీ కాంగ్రెస్లోనే ఉన్నారని వారిని గుర్తించకుండా విస్మరించారని దళిత నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు ఒక మహిళ నాయకురాలుగా ఉన్న షర్మిల కనీసం అధిక సంఖ్యలో దళిత మహిళలు దిగమని కారు దిగమని అంబేద్కర్ కి పూలదండ వేసి వెళ్లాలని అడిగినను లెక్కచేయకుండా కారులో నుండి దేవరకొండ వెళ్లిపోయారని ఇది చాలా అవమానకరంగా భావిస్తున్నామని మహిళ దళిత నేతలు చాగంటి ఆశ సువార్తమ్మలు తమ బాధను వ్యక్తం చేశారు కాంగ్రెస్లో ఎంతోమంది పీసీసీ అధ్యక్షులుగా పనిచేసి ఉన్నారని రాష్ట్రంలోనే ఏలూరు పశ్చిమగోదావరి ఉభయ గోదావరి జిల్లాల నుండి కాంగ్రెస్ నేతలు రాష్ట్ర స్థాయిలోనూ దేశ స్థాయిలోనూ ఉన్నారని పార్టీకి అండగా ఉండే ఉభయ గోదావరి జిల్లాల ప్రజల పట్ల ఈ విధంగా వ్యవహరించడం సమంజసం కాదని ఎస్ సంజీవ్ రవి సురేష్ పలువురు దళిత నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు పిసిసి ప్రెసిడెంట్ గా బాధ్యతలు చేపట్టిన మొదటి రోజుల్లోనే ఏ విధమైన నిర్లక్ష్య వైఖరి వ్యవహరిస్తున్న షర్మిలమ్మ పట్ల పార్టీ కాంగ్రెస్ అధిష్టాన నేతలు సత్వరమే తగు చర్యలు తీసుకోవాలని దళిత సంఘాల జిల్లా చైర్మన్ సంజీవ్ అన్నారు ఇందిరాగాంధీ రాజీవ్ గాంధీ రాహుల్ సోనియా గాంధీ ప్రియంక వంటి కాంగ్రెస్ దిగ్గజాల నుండి దేశవ్యాప్తంగా రాష్ట్రవ్యాప్తంగా కాంగ్రెస్ పట్ల అభిమానంతో అనేకమంది ప్రజలు దళితులు ఉన్నారని కాంగ్రెస్ పార్టీ పట్ల గౌరవ మర్యాదలు లేని వారికి పట్టాభిషేకం చేసి ఏపీ రాష్ట్ర అధ్యక్షురాలుగా చేసిన షర్మిలమ్మను తగిన చర్యలు తీసుకోవాలని ఆవేశంతో మాట్లాడారు దేశవ్యాప్తంగా రాహుల్ గాంధీ చేపట్టిన జాదో కార్యక్రమం ద్వారా ప్రజలు మంచి ఆదరణ చూపించి కర్ణాటక తెలంగాణ రాష్ట్రాలలో ప్రజలు అధికారాన్ని కాంగ్రెస్కే పట్టంకట్టి అప్ప చెప్పారని ఇది గమనించుకొని ఆంధ్రప్రదేశ్లో ఉన్న కాంగ్రెస్ కార్యకర్తల మనోభావాలను దెబ్బతీయకుండా వ్యవహరించాల్సిన ఆవశ్యకత ఉందని దీనిపై పార్టీ అధిష్టానం తగు చర్యలు తీసుకోవాలని దళిత నేతలు డిమాండ్ చేశారు షర్మిలమ్మ రాక కోసం సుమారు 6 గంటల పాటు పాత బస్టాండ్ అంబేద్కర్ సెంటర్లో ఉన్నామని రెండు నిమిషాల పాటు సమయపాలన కేటాయించలేని నాయకురాలు పట్ల అధిష్టానం చర్యలు తీసుకోవాలని రవి డిమాండ్ చేశారు చాలా చాలా సమయం పాటు వేచి చూసిన కార్యకర్తలు కాంగ్రెస్ నేతలు అసంతృప్తి వ్యక్తం చేస్తూ ఆవేదన చెందామని అన్నారు ఏలూరు పాత బస్టాండ్ వద్దకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షురాలు షర్మిల అక్కడ%జ% ఉన్న దళితులను కనీసం చూడకుండా ,అంబేద్కర్ గారిని గౌరవించ కుండ కార్ కూడా దిగకుండ వెళ్లి పోవటం ఆశ్చర్యానికి గురిచే సింది. దళితులు సుమారు 3 గంటల సమయం నుండి ఎదురు చూసిన కనీసం చూడకుండా వెళ్లిపోయారు అని ఆవేదన వ్యక్తం చేశారు

# ప్రభుత్వ వైద్య సేవలను మెరుగుపరచాలి

**- ఏజెన్సీ గ్రామాలలో మౌలిక సదుపాయాలు కల్పించాలి**

**- రద్దయిన రైళ్లను పునరుద్ధరించాలి**

**- పాఠశాలలను అభివృద్ధి పరచాలి**

**- దిశ సమావేశంలో ప్రజా ప్రతినిధుల విజ్ఞప్తి**





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఐడిఓసి కార్యాలయంలో గురువారం ఖమ్మం ఎంపీ నామా నాగేశ్వరరావు, మహబూబాద్ ఎంపీ మాలోత్ కవిత అధ్యక్షతన( దిశా ) మీటింగ్ జరిగింది. ఈ సమావేశంలో గత సమావేశం అంశములపై తీసుకున్న చర్య నివేదిక సంబంధిత అధికారులు చదివి వినిపించారు. లకావత్ వెంకటేశ్వర్లు దిశా కమిటీ సభ్యులు భద్రాచలంలో 200 పడకల ఆసుపత్రి యందు గైనకాలజిస్ట్ లేక ముఖ్యంగా రాత్రివేళ వచ్చే స్త్రీలకు డెలివరీ చేయడం చాలా ఇబ్బందికరంగా ఉందని కావున సరిపడా డాక్టర్స్ సరైన సిబ్బందిని ఏర్పాటు చేయమని కోరారు. ఈ కార్యక్రమంలో రైల్వే అధికారులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని మధిర, ఖమ్మం, భద్రాచలం రోడ్ రైల్వే స్టేషన్లను అమృత్ భారత స్టేషన్స్ స్కీం కింద అభివృద్ధి చేస్తున్నామని టూ వీలర్స్,ఫోర్ వీలర్స్,పార్కింగ్ ప్లేసెస్ ప్రయాణికులకు వేచి ఉండ స్థలాలు అన్ని వసతులు కల్పిస్తున్నామని తెలిపారు. ప్రజా ప్రతినిధులు భద్రాచలం నుండి విజయవాడ వెళ్లవలసిన పాసింజర్ రైలు రద్దు చేశారని, ఎప్పుడు పునరుద్దిస్తారని అడిగిన ప్రశ్నకు కాజీపేట నుంచి విజయవాడ వరకు మూడవ లైన్ పనులునడుస్తున్నాయని ఏప్రిల్ 2024 వరకు అన్ని పాసింజర్ రైళ్లను పునరుదిస్తామని సమాధానం చెప్పారు. దుమ్ముగూడెం మండలంలో పలు గిరిజన గ్రామాలకు రోడ్లు, విద్యుత్తు, మంచినీటి సౌకర్యం లేదని వాటిని త్వరితగతిన పనులు పూర్తి చేసి ప్రజలకు సౌకర్యాలు కల్పించాలని భద్రాచలం ఎమ్మెల్యే తెల్ల వెంకటరావు కోరారు.మన ఊరు మనబడి కార్యక్రమాలకు అనుగుణంగా జిల్లాలోని అన్ని పాఠశాలలో విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, పెండింగ్లో వున్న భవనాలు పూర్తి చేయవలసిందిగా కోరారు. జిల్లాలోని అన్ని పాఠశాలలో 10వ తరగతి చదివే విద్యార్థులకు సాయంత్రం వేళ రీడింగ్ క్లాసులు నిర్వహించి విద్యార్థుల ఉత్తీర్ణత శాతం పెంచడానికి కృషి చేయవలసిందిగా కోరారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు బాగుపడుతుందని తెలిపారు.వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ మాట్లాడుతూ కొత్తగూడెం రైల్వే స్టేషన్ ఎదురుగా రోడ్డు చాలా ఇరుకుగా ఉండి ప్రయాణం చేసే వాహనాలు, ప్రయాణికులకు, ఇబ్బందికరంగా మారిందని, రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న స్థలంలో కొద్ది స్థలాన్ని రోడ్డు వెడల్పుకై రైల్వే శాఖ వారు కేటాయిస్తే, రోడ్డు వెడల్పు చేయవచ్చని, తద్వారా ప్రయాణికులకు సౌలభ్యం కలుగుతుందని తెలిపారు.కొత్తగూడెం మున్నేరు బ్రిడ్జిపై గల ఓవర్ బ్రిడ్జిని త్వరితగతిన పూర్తి చేయవలసిందిగా ఆర్ అండ్ బి శాఖ అధికారులను కోరారు.భద్రాచలం రెండవ వంతెన పనులు చాలా కాలం నుంచి పెండింగ్ లో ఉన్నాయని ఏప్రిల్ 2024 కల్లా పూర్తి చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత మాట్లాడుతూ ఇల్లందు, గుండాల మొదలగు మారుమూల మండలాల్లో బిఎస్ఎన్ఎల్ నెట్వర్క్ పనిచేయడం లేదని కనీసం108 కు ఫోన్ చేద్దామన్న నెట్వర్క్ లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, వెంటనే గిరిజన గ్రామాల్లో బిఎస్ఎన్ఎల్ టవర్లు ఏర్పాటు చేయవలసిందిగా అధికారులను ఆదేశించారు.

## చిన్న వెంకన్నను దర్శించుకున్న లోకాయుక్త న్యాయమూర్తి లక్ష్మణ్ రెడ్డి దంపతులు



**తెలంగాణ వీణ/ద్వారకా తిరుమల:** ప్రసిద్ధ పుణ్యక్షేత్రంమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయాన్ని గురువారం ఉదయం లోకాయుక్త న్యాయమూర్తి కుటుంబ సమేతంగా సందర్శించారు. ఈ సందర్భంగా లక్ష్మణ రెడ్డి దంపతులకు ఆలయ అధికారులు పండితులు పూర్ణ కుంభ స్వాగతం పలికారు. ముందుగా వారు ఆలయంలో వేద మంత్రోచ్చారణల నడుమ ప్రదక్షిణలు నిర్వహించి, అనంతరం స్వామి అమ్మవార్లను దర్శించుకుని పూజించారు. ఆ తర్వాత ఆలయ ముఖ మండపంలో అర్చకులు వారికి స్వామి వారి శేష వస్త్రాలను కప్పి, వేద ఆశీర్వచనాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం ఈ ఓ వేంద్ర త్రినాధరావు వారికి స్వామివారి జ్ఞాపికలను, ప్రసాదాలను అందజేశారు.

## పోలీస్ సేవలు అందించటమే లక్ష్యం



**తెలంగాణ వీణ/నిడదవోలు:** గ్రామ సచివాలయాలతో పౌరులకు పోలీస్ సేవలు అందించటమే లక్ష్యమని నిడదవోలు ఎస్సై పి అప్పారావు అన్నారు. మండలంలోని సింగవరం సచివాలయంలో సర్పంచ్ పెన్మత్స వెంకటలక్ష్మి అధ్యక్షతన గురువారం సచివాలయ సిబ్బంది పాలకవర్గం మరియు గ్రామ పెద్దలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్సై అప్పారావు మాట్లాడుతూ గ్రామాల్లో శాంతి భద్రతల పరిరక్షణకు ప్రత్యేకంగా పనిచేయాల్సి ఉంటుందని ముఖ్యంగా మహిళ సంరక్షణ కార్యదర్శి తనకు కేటాయించిన ప్రాంతాలలోని సామాజిక దుర్గుణాలు సామాజిక వ్యతిరేక కార్యకలాపాలపై రోజువారీగా ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని అన్నారు. తద్వారా నేరాలు అదుపులో ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పెన్మెత్స నిర్మల ఉప సర్పంచ్ వరదరామరాజు పంచాయతీ కార్యదర్శి కె.వి సుబ్బన్న, సిబ్బంది, డిజిటల్ అసిస్టెంట్ రవి, మహిళా పోలీసు గంట శిరీష, వార్డ్ మెంబర్లు ఎల్లే రాజు, మీసాల శ్రీనివాస్, చదలవాడ రవి ,గరికపాటి శ్రీను, చెరుకు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గణతంత్ర దినోత్సవాలు



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** భారత 75వ గణతంత్ర దినోత్సవ జిల్లా స్థాయి వేడుకలకు ఏలూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ సిద్ధమైంది. ఈనెల 26వ తేదీ శుక్రవారం ఉదయం 9 గంటలకు ఏలూరులోని పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో భారత గణతంత్ర వేడుకలు వైభవంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. జాతీయ పతాకావిష్కరణ కు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. , పోలీసు గౌరవ వందన స్వీకారం, పోలీసు కవాతు నకు ట్రాక్ ఏర్పాటు చేశారు. గౌరవ అతిథులు, విశిష్ట అతిథులు, జిల్లా అధికారులు, ప్రజలు వేడుకలను తిలకించేందుకు వీలుగా ప్రత్యేక గ్యాలరీలను ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖల శకటాలు ప్రదర్శన కు ప్రత్యేక ట్రాక్ ను ఏర్పాటు చేశారు. వివిధ ప్రభుత్వ శాఖలచే ఉపకరణాలు పంపిణీ, శాఖలు చేపట్టే కార్యక్రమాలను తెలియజేసేందుకు ఉద్దేశించిన ప్రత్యేక స్టాల్స్ ను ఏర్పాటు చేశారు.

### త్రివర్ణ పతాక రంగులతో కలెక్టర్ కార్యాలయం




**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో:** గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏలూరులోని జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని త్రివర్ణ పతాక రంగులతో కూడిన విద్యుత్ దీపకాంతులతో సర్వాంగ సుంద రంగా అలంకరించారు. ఎల్ సి డి డిస్ప్లే బోర్డు ఏర్పాటు చేశా రు. కలెక్టరేట్ లోని జాతిపిత మహాత్మా గాంధీజీ విగ్రహాన్ని పూల తో అలంకరించారు. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఏ నెల 26ఉదయం 8 గంటలకు ఏలూరు జిల్లా కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించి, గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తారు.

# మారుమూల గిరిజన ప్రాంతాలకు టెలికాం సేవలు

- గిరిజన ప్రాంతాల్లో 300 సెల్‌టవర్స్‌ను క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా ప్రారంభించిన సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి
- 300 సెల్‌టవర్లను ప్రారంభించిన సీఎం
- ఎయిర్‌టెల్ ఆధ్వర్యంలో 136 , జియో ఆధ్వర్యంలో 164 టవర్లు ఏర్పాటు
- అల్లూరి సీతారామరాజు జిల్లాలో 246, పార్వతీపురం మన్యం జిల్లాలో 44 ఏర్పాటు
- ప్రకాశంలో 4, ఏలూరులో 3, శ్రీకాకుళంలో 2, కాకినాడలో 1 టవర్ ఏర్పాటు
- ఈ టవర్ల ఏర్పాటు ద్వారా 944 ఆవాసాలకు, 2 లక్షల మంది ప్రజలకు ఉపయోగం



**తెలంగాణ వీణ/అమరావతి :** మారుమూల గిరిజన ప్రాంతాలకు టెలికాం సేవలు అందుబాటులోకి తీసుకు వస్తున్నట్లు ఆంధ్ర ప్రదేశ్ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి అన్నారు. గురువారం గిరిజన ప్రాంతాల్లో 300 సెల్‌టవర్స్‌ను క్యాంపు కార్యాలయం నుంచి వర్చువల్‌గా సీఎం వైయస్.జగన్ మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం వైయస్ జగన్ మోహన్ రెడ్డి మాట్లాడుతూ గతంలో జూన్‌లో 100 టవర్లు ఇదేమాదిరిగా ప్రారంభించుకున్నాం. ఈరోజు మరో 300 టవర్లు అల్లూరి సీతారామరాజు, పార్వతీపురం మన్యం జిల్లాల్లో ఎక్కడైతే పూర్తిగా కనెక్టివిటీ లేని పరిస్థితి ఉందో, ఫోన్లలో మాట్లాడడానికి కూడా అనుకూలించని పరిస్థితులు ఉన్న గ్రామాల్లో ప్రారంభించుకుంటున్నాం. సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి తీసుకుని వెళ్లాలి. పారదర్శకంగా ఆ సంక్షేమపథకాలన్ని ప్రతి ఇంటికి అందాలన్న తపన, తాపత్రయంతో అడుగులు వేగంగా వేస్తున్నాం. అందులో భాగంగా ఇవాళ 400 టవర్లును దాదాపుగా రూ.400 కోట్ల పెట్టు బడితో నిర్మించుకున్నాం. ఈ రోజు ప్రారంభిస్తున్న ఈ 300 టవర్ల తో, 2లక్షల మంది జనాభాకు ప్రయోజనం కలిగనుంది. 944 గ్రామాలు వీటి ద్వారా కనెక్ట్ అవుతున్నాయి. గతంలో ఏర్పాటు చేసిన 100 టవర్లతో 42వేల జనాభాకు ప్రయోజనం కలిగింది. చేరుకోవాల్సిన మార్గం ఇంకా ఉంది. దాదాపుగా ఇంకా మనం మరో 2,400 టవర్లును రానున్న నెలల్లో వేగంగా తీసుకొచ్చే కార్యక్రమం జరుగుతుంది. దాదాపు 2900 టవర్లును ఏర్పాటు చేయడం ద్వారా... కనెక్టివిటీలేని 5,459 ఆవాసాలను కనెక్టివిటీలోకి తీసుకొచ్చే బృహత్తర ప్రణాళిక ఇది. సుమారు రూ.3119 కోట్లతో ఈ కార్యక్రమానికి కార్యాచరణ రూపొందించాం. దీన్ని సఫలీకృతం చేసేందుకు కేంద్రంతో మాట్లాడి ఇందులో భాగస్వామ్యం చేసేందుకు ఒప్పించాం. టవర్ల నిర్మాణం దిశగా అడుగులు వేగంగా వేయగలిగాం. టవర్ల ఏర్పాటుకు అవసరమైన భూములను 2,900 లొకేషన్లలో ఇప్పటికే ఇచ్చాం. ఎటువంటి ఇబ్బంది లేకుండా నిర్మాణాలకు అనుమతులు ఇచ్చాం. టవర్ల ఏర్పాటు కోసం పవర్ కనెక్షన్‌కు అనుమతులు కూడా ఇచ్చాం. రాష్ట్ర ప్రభుత్వం నుంచి చేయాల్సినవన్నీ కూడా రెట్టించిన వేగంతో చేశాం. 2,900 టవర్ల నిర్మాణ కార్యక్రమం ఇప్పటికే మొదలైంది. ఈ దఫా 300, గతంలో 100 మొత్తం 400 టవర్లు ఏర్పాటు పూర్తయింది. ఇక మిగిలిన టవర్ల నిర్మాణానికి అడుగుల వేగంగా పడుతున్నాయి. దేవుడు ఆశీర్వదిస్తే ఇదే మాదిరిగా ప్రతి 3 నెలలకొకసారి 400 నుంచి 500 టవర్ల నిర్మాణం పూర్తి చేసి అందుబాటులోకి తీసుకొస్తూ... మరో ఏడాది కాలంలో అన్ని టవర్ల నిర్మాణం దేవుడిదయతో పూర్తి చేస్తాం. ఈ టవర్లు రావడం వల్ల గ్రామీణ ప్రాంతాల్లో కనెక్టివిటీ లేని ఆవాసాలను సమాజంతో కనెక్ట్ చేసే కార్యక్రమం జరుగుతుంది. టీవీలు, ఫోన్లు పనిచేస్తాయి. మనం ఇచ్చే పథకాలు అన్నింటికీ వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసే కార్యక్రమం వేగవంతంగా జరుగుతుంది. మనం బటన్ నొక్కిన వెంటనే వాళ్లకు డబ్బులు ట్రాన్స్‌ఫర్ అయ్యే కార్యక్రమం కూడా అంతేవేగంగా జరుగుతుంది. వాళ్లు కూడా చూసుకునే అవకాశం ఉంటుంది. ఇవన్నీ కూడా వేగవంతంగా, ఎఫెక్టివ్‌గా, పారదర్శకంగా జరగడం కోసం ఈ కనెక్టివిటీ చాలా అవసరంగా భావించి ప్రభుత్వం వేగంగా అడుగులు వేస్తుంది. గ్రామ సచివాలయాలు, ఆర్బీకే వ్యవస్థలు, విలేజ్ క్లినిక్‌లు, నాడు నేడుతో బాగుపడుతున్న ఇంగ్లిషు మీడియం స్కూళ్లు ఇవన్నీ గ్రామాన్ని, గ్రామ రూపురేఖలను మార్చే దిశగా పడుతున్న అడుగులు. అందులో భాగంగానే ఈ కనెక్టివిటీ అన్నది కూడా ఆ అడుగుల్లో ఒక ఉపయోగకరమైన అంశం అవుతుంది. ఈ కార్యక్రమం మంచి జరగాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. ఆల్ ది వెరీ బెస్ట్ విషెష్ అని సీఎం తన ప్రసంగం ముగించారు.

# ఎన్నికల శంఖారావానికి సిద్ధం

- నాయకులకు, ప్రజాప్రతినిధులకు దిశానిర్దేశం చేయనున్న సీఎం జగన్
- వైఎస్సార్సీపీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి

**తెలంగాణ వీణ/శ్రీకాకుళం :** వైఎస్సార్సీపీ ఉత్తరాంధ్ర రీజియన్ పరిధిలోని నాయ కులు, ప్రజా ప్రతినిధులను రానున్న ఎన్నికలకు సమాయత్తం చేసేందుకు ఈ నెల 27వ తేదీన భీమిలి నియోజకవర్గంలోని సంగివలసలో సభ నిర్వహించనున్నట్లు పార్టీ రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సభలో వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాల్గొని నాయకులు, ప్రజాప్రతినిధులకు దిశా నిర్దేశం చేయడం ద్వారా భీమిలి నుంచి ఎన్నికల శంఖారావానికి శ్రీకారం చుడతారని వెల్లడించారు. గురువారం శ్రీకాకుళం జిల్లా వైస్సార్సీపీ కార్యాలయం ఆవరణలో జిల్లా పార్టీ అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో రీజనల్ కో-ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను కార్యకర్తలు, నాయకులు, ప్రజాప్రతినిధులకు మరోసారి తెలియజేసి వారిని ఉత్తేజితులను చేయడమే ఈ సభ ఉద్దేశమని చెప్పారు. ఈ సభలో ఉత్తరాంధ్రలోని 34 అసెంబ్లీ నియోజకవర్గాల నుంచి ఐదు వేలు చొప్పున రెండు లక్షల మంది వరకు ప్రజాప్రతినిధులు, గృహ సారథులకు స్థానం కల్పించనున్నట్లు తెలిపారు. ఇలాంటి సభలే రాష్ట్ర వ్యాప్తంగా మరో నాలుగుచోట్ల నిర్వహిస్తామన్నారు. వైస్సార్సీపీ జిల్లా అధ్యక్షుడు ధర్మాన కృష్ణదాస్ మాట్లాడుతూ సీఎం జగన్ ఉత్తరాంధ్ర నుంచే ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చూడుతుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ ఎన్నికల్లో కూడా విజయం మనదేనని అందువల్ల మరింత ఉత్సాహంతో పార్టీ శ్రేణులు ఈ సమావేశంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. జిల్లా ఇంఛార్జి మంత్రి వర్యులు బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ ఈ సభ చారిత్రాత్మకంగా నిలిచిపోయేలా విజయవంతం చేయాలన్నారు. ఈ సన్నాహక సమావేశంలో ఎంఎల్సీ నర్తు రామారావు, ఇచ్చాపురం నియోజకవర్గ సమన్వయకర్త పిరియా విజయ, బీసీ సెల్ జోనల్ ఇంచార్జ డాక్టర్ ధర్మాన కృష్ణచైతన్య, శాసన సభ్యులు రెడ్డి శాంతి, గొర్లె కిరణ్ కుమార్, శ్రీకాకుళం పార్లమెంటు నియోజకవర్గ ఇంచార్జ్ పేరాడ తిలక్, బీసీ కార్పొరేషన్ల చైర్మన్లు మామిడి శ్రీకాంత్, అంధవరపు సూరిబాబు, రాజాపు హైమవతి అప్పన్న, సుడా చైర్మన్ కోరాడ ఆశాలత గుప్త, ఎంపీపీ ఆరంగి మురళి, డిసిసిబి అధ్యక్షుడు కరిమి రాజేశ్వరరావు, యువనేతలు ధర్మాన రామమనోహర్ నాయుడు, తమ్మినేని చిరంజీవి నాగ్‌లు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల సన్నద్ధత



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** విజయవాడ ఏపీ సెక్రటేరియట్ లోని సిఎస్ కాన్ఫరెన్స్ హాల్ నుంచి గురువారం రెవెన్యూ, రీసర్వే మూడవ దశ, ఇనామ్, అసైన్డ్ భూములు, పీఆర్డీ, ఎన్ఆర్ఈజిఎస్, జల్ జీవన్ మిషన్, ఆరోగ్యం, వైద్యం, కుటుంబ సంక్షేమం, జగనన్న ఆరోగ్య సురక్ష, ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ, ఎన్నికల సన్నద్ధత, తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి డా.కెఎస్.జవహర్ రెడ్డి సమీక్షించారు. ఏలూరు జిల్లా కలెక్టరేట్ లోని జిల్లా కలెక్టర్ వారీ ఛాంబర్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, జాయింట్ కలెక్టర్ బి.లావణ్య వేణి , వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో డి ఆర్ వో యం.వేంకటేశ్వర్లు,డిఎంహెచ్ఓ డా.ఎస్.శర్మిష్ట, డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్, ఆరోగ్యశ్రీ జిల్లా కోఆర్డినేటర్ డా.రాజీవ్, డ్వామా పిడి ఏ. రాము, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ సత్యనారాయణ, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# మోడల్ పోలింగ్ కేంద్రం



**తెలంగాణ వీణ/ఏపీ బ్యూరో/ఏలూరు:** జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా గోదావరి సమావేశపు హాలు వద్ద ఏర్పాటుచేసిన ఎన్నికల సహాయ కేంద్రం, మోడల్ పోలింగ్ కేంద్రాలను గురువారం జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ అధికారులతో కలిసి పరిశీలించారు. ఎన్నికల సహాయ కేంద్రం వద్ద ఓటరు నమోదు కొరకు నిర్దేశించిన ఫారం-6, మార్పులు, చేర్పులకు సంబంధించి ఫారం-7, ఫారం - 8 లను పరిశీలించి వాటి నింపే విధానం గురించి అక్కడి సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మోడల్ పోలింగ్ కేంద్రంలో ఏర్పాటు చేసిన ఇవి ఎం, ఓటింగ్ కంపార్ట్మెంట్ లను జిల్లా కలెక్టర్ జాయింట్ కలెక్టర్ కలెక్టర్, ఇతర అధికారులతో కలిసి పరిశీలించారు. కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాథ్, ఏలూరు నగరపాలక సంస్థ కమీషనర్ ఎస్. వెంకట కృష్ణ, గృహనిర్మాణ శాఖ పీడీ కె. రవికుమార్, డి ఆర్ డి ఏ పీడీ విజయరాజు, తహసీల్దార్ సోమశేఖర్, ప్రభృతులు పాల్గొన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా ఆర్టీసీ పి .ఆర్.ఓ , నరసింహారావు వ్యవహరించారు.

## రిపబ్లిక్ "డే" కు ముస్తాబైన సింగరేణి స్టేడియం

- మూడు రంగులతో సిద్ధమైన వేదిక - గ్రీనరీతో అందంగా ముఖద్వారం





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** సింగరేణి ప్రకాశం స్టేడియంలో సింగరేణి కంపెనీ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగే రిపబ్లిక్ డే ఉత్సవాలకు వేదిక ముస్తాబయింది. వేదిక వెనకాల మూడు రంగులతో అలంకరించడం జరిగింది. గణతంత్ర దినోత్సవ ఉత్సవాలను సింగరేణి చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం ప్రారంభించనున్నారు. అంతేకాకుండా వివిధ పాఠశాల విద్యార్థులచే సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు నిర్వాహకులు ఏర్పాటు చేశారు. అతిధికి స్వాగతం పలికేందుకు ముఖద్వారం గ్రీనరీతో అందంగా తీర్చిదిద్దారు. ఈ వేడుకల్లో చైర్మన్ తో పాటుగా సింగరేణి కంపెనీలో పనిచేసే వివిధ డిపార్ట్మెంట్ల అధికారులు ఉద్యోగులు కార్మికులు కార్మిక






కుటుంబ సభ్యులు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రజలు పాల్గొననున్నారు. వేదికను అందంగా తీర్చిదిద్దడంతో జిగేల్ జిగేల్ మంటుంది.



# అందరి జీవితాల్లో వెలుగులు నింపాలి

## వైఎస్ రెడ్డి ట్రస్ట్ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి ఆధ్వర్యంలో

## దళిత కళాకారులకు డప్పులు, టీ షర్టు



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఘట్కేసర్ మండల్ ఔషపూర్ గ్రామంలో గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చేందర్ రెడ్డి,వై యస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో అవుశాపూర్ గ్రామానికి చెందిన దళిత కళాకారులకు డప్పులు, టీ షర్ట్ లను మేడ్చల్ కంటెస్టెడ్ ఎమ్మెల్యే, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ఘట్కేసర్ మండల ఎంపీపీ ఏనుగు సుదర్శన్ రెడ్డి గ్రామ సర్పంచ్ ఏనుగు కావేరి మచ్చెందర్ రెడ్డి తో కలిసి వారికి అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితుల జీవన విధానం స్థితిగతుల్లో ఆర్థిక స్థితిగతుల్లో ఎదుగుదల ఉండాలని తద్వార సామాజిక అభివృద్ధిలో వారు భాగస్వాములు కావాలన్నారు సాంప్రదాయ కలలను మరువద్దని ఉద్దేశంతో ఇలాంటి కార్యక్రమాలు వైయస్ రెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేయమన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సభ్యులు ఏనుగు లక్ష్మారెడ్డి, నాయకులు మచ్చేందర్ రెడ్డి, సాయిలు, కాసుల వెంకటేష్ గౌడ్, గడిల వెంకటేష్ గౌడ్, మహేష్, గుమ్మడి ప్రవీణ్, చిలకమారి రాము, దళిత కళాబృందం చిలకమారి శ్రీరాములు, చిలకమారి మహేష్, చిలకమారి ఉపేందర్, చిలకమారి శ్రీనివాస్, చిలకమారి బాలరాజ్, బొమ్మ గళ్ళ శ్యామ్,గుంటి దశరథ, గుంటి రామచంద్రి, చిలక మారి లక్ష్మణ్, వెంకట్, రమేష్, శేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## బీఎల్ఆర్ ట్రస్టు నిధులతో "సిల్వర్ క్రెస్ట్"లో అభివృద్ధి పనులకు శ్రీకారం: ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి హామీ



**తెలంగాణ వీణ/ఉప్పల్:** ఉప్పల్ నియోజకవర్గం లోని కాప్రా డివిజన్ పరిధిలోని 'జనప్రియ సిల్వర్ క్రెస్ట్' కాలనీలో ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు బీఆర్ఎస్ యువ నాయకులు బైరి నవీన్ గౌడ్ గురువారం కాలనీ సంఘం నేతలతో కలిసి పర్యటించారు. కాలనీని ఏర్పాటు చేసిన జనప్రియ రియల్ ఎస్టేట్ సంస్థ అక్కడ కనీస మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేయలేదు. అనేక అభివృద్ధి పనులు పెండింగులో ఉన్నాయి. దీనితో కాలనీ వాసులు దశాబ్ద కాలంగా పడుతున్న ఇబ్బందులను పరిశీలించడం జరిగింది. రోడ్లు, విద్యుత్ స్తంభాలు, వీధి దీపాల సమస్యలు నెలకొన్నాయి.కాలనీలో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లడం జరిగింది. అందుకు స్పందించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి బీఎల్ఆర్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 1.50 కోట్లతో 'సిల్వర్ ట్రస్ట్'లి కాలనీలో రోడ్లు, విద్యుత్ స్తంభాలు, దీపాలు, ఫుట్ పాత్ లు ఏర్పాటు చేస్తామని ఆయన హామీ ఇచ్చారు. వారం రోజుల్లో కాలనీలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నా మని బైరి నవీన్ గౌడ్ పేర్కొన్నారు.ఈ కార్య క్రమంలో కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు రజిత, కార్యదర్శి విపణి, రాఖీ, కిరణ్ కుమార్, రాంగోపాల్, అంబేష్, స్వర్ణలత, దినేష్ పాల్గొన్నారు.

# తార్నాకలో నమో నవ్ మత్ దాత సమ్మేళనం



**తెలంగాణ వీణ/తార్నాక:** జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సికింద్రాబాద్ నియోజక వర్గం బీజేవైఎం ఆధ్వర్యంలో గురువారం తార్నాకలో నమో నవ్ మత్ దాత( నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లు) సమ్మేళనం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా దేశ ప్రధాని నరేంద్రమోడీ వర్చువల్ గా మాట్లాడుతూ యువత ఆశలకు, ఆశయాలకు అనుగుణంగా మోడీ సర్కారు ముందుకు సాగుతుందన్నారు. యువతకు బంగారు భవిష్యత్తు ఇవ్వడానికి మోడీ గ్యారెంటీ ఇస్తున్నానని పేర్కొన్నారు. కావునా నూతనంగా ఓటు హక్కు పొందిన యువ ఓటర్లందరూ దేశాభివృద్ధి కోసం, ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటు హక్కును వినియోగించుకోవాలనీ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామచంద్రావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా దాదాపు 5 వేలకు పైగా ప్రదేశాల్లో నవ ఓటర్ల సమ్మేళనం కార్యక్రమం జరుగుతందన్నారు. గత తొమ్మిదేళ్ల నరేంద్ర మోడీ పాలనలో దేశంలో గణనీయమైన అభివృద్ధి జరిగిందని వివరించారు. ఉద్యోగాలు, పరిశ్రమలు, ప్రాజెక్టులు పెద్ద ఎత్తున చేపట్టారని వివరించారు. యువ వోటర్లంతా వచ్చే ఎన్నికల్లో మోడీ నాయకత్వాన్ని బలపరచాలనీ కోరారు. బిజేపి నాయకులు వెంకటేష్ గౌడ్, వీరన్న, బండ శివారెడ్డి, యువమోర్చా నాయకులు అయ్యప్పరెడ్డి, చరణ్, రాజు నేత, భరత్, హర్షిత, శివాజి, గంగా, ఉపేందర్, లడ్డు, అరవింద్, శ్రీనాథ్, సాయి, శ్రీకాంత్, రోహన్, ప్రభు, ఆశ, ఆయా పాల్గొన్నారు.

## చలో హైదరాబాద్ బూత్ లెవెల్ కార్యక్రమం సమావేశానికి బయలుదేరిన కాంగ్రెస్ నాయకులు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర పిసిసి మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్బీ స్టేడియం హైదరాబాద్ నందు నిర్వహించి తలపెట్టిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర స్థాయి బూత్ లెవెల్ అధ్యక్షుల సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యే కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున కార్గే వస్తున్నారు ఈ సమావేశానికి పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు పరకాల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు పరకాల నుంచి మూడు ఆర్టీసీ బస్సుల్లో బయలుదేరడం జరిగింది.ఈ కార్యక్రమంలో నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ డిసిసి హన్మకొండ జిల్లా చైర్మన్ దాసరి బిక్షపతి రాయపర్తి ఎంపిటిసి పర్నెం మల్లారెడ్డి లక్ష్మీపురం ఎంపిటిసి పల్లెబోయిన శ్రీనివాస్, పరకాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మచ్చ సుమన్,మల్లక్కపేట మాజీ సర్పంచ్ అల్లం రఘునారయాణగాదె శంకరయ్య, ఇనగాల రమేష్ పరకాల మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి, నాగారం గ్రామ ఉప సర్పంచ్ కోసరి రాజు, లక్ష్మీపురం గ్రామ ఉప సర్పంచ్ ఆముదాలపెల్లి క్రాంతి పరకాల పట్టణ 4వ వార్డు అధ్యక్షుడు బొచ్చు కుమార్ మహరాజ్ జెరుపోతుల గోపి గడ్డం చిరంజీవి,పసుల శ్రీనివాస్ వివిధ గ్రామ కమిటీ అధ్యక్షులు బూత్ అధ్యక్షులు తదితరులు హైదరాబాద్ మీటింగ్ నకు బయలుదేరి వెళ్ళారు

## సీనియర్ ఐపీఎస్ ఆఫీసర్ డీఎస్ చౌహాన్‌కు రెండు అవార్డులు






**తెలంగాణ వీణ/హైదరాబాద్:** ఇండియన్ పోలీస్ మెడల్‌తోపాటు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు. అత్యుత్తమ సర్వీసు అందించినందుకు ఇండియన్ పోలీస్ మోడల్.. ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించినందుకు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డురాచకొండ పోలీస్ కమిషనర్‌గా ఉండి అసెంబ్లీ ఎన్నికలు నిర్వహణ. సీనియర్ పోలీస్ అధికారి, పౌరసరఫరాల శాఖ కమిషనర్ డీఎస్ చౌహాన్‌కు ఒకేరోజు రెండు అత్యుత్తమ అవార్డులు లభించాయి. గణతంత్ర దినోత్సవం సందర్భంగా ప్రతి సంవత్సరం కేంద్రం ప్రకటించే ఇండియన్ పోలీస్ మెడల్‌కు డీఎస్ చౌహాన్ ఎంపికయ్యారు. దీంతోపాటు బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డు(2024) కూడా ఆయనకు లభించింది. రాచకొండ పోలీస్ కమిషనర్‌గా 2023 శాసన సభ ఎన్నికలు సజావుగా సమర్థవంతంగా నిర్వహించి నందుకుగానూ ఎన్నికల సంఘం ఆయనను ఈ అవార్డుకు ఎంపిక చేసింది. ఈ అవార్డును గురువారం జెఎన్‌టియులో జరిగిన ఓటర్స్‌డే సెలబ్రేషన్స్ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గవర్నర్ డా? తమిళిసై సౌందర రాజన్ చేతులమీదుగా బెస్ట్ ఎలక్టోరల్ ప్రాక్టీసెస్ అవార్డును డీఎస్ చౌహాన్‌గారు అందుకున్నారు.ఒకే రోజు రెండు అవార్డులు రావడం పట్ల పౌరసరఫరాల శాఖ ఉద్యోగులు, సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు. సమిష్టి కృషి వల్లే ఇది సాధ్యం అయిందని ఈ సందర్భంగా డీఎస్ చౌహాన్ వ్యాఖ్యానించారు. రాచకొండ కమిషనరేట్ పరిధిలో 2023 శాసన సభ ఎన్నికలు సజావుగా సాగడానికి సహకరించిన ప్రతి ఒక్క పోలీస్ సిబ్బందికి ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్ఎల్‌బి ఫుడ్ కోర్టుని ప్రారంభించిన ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** చిలుక నగర్ డివిజన్లోని అంబేద్కర్ నగర్ కాలనీ మెయిన్ రోడ్డు వద్ద ఎస్ ఎల్ బి ఫుడ్ కోర్ట్ ని ప్రారంభించిన ఉప్పల్ శాసన సభ్యులు బండారి లక్ష్మారెడ్డి, చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నల గీతా ప్రవీణ్ ముదిరాజ్ , ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ ఎస్ ఎల్ బి కోర్టు యజమాని సుదర్శన్ శివ కు శుభాకాంక్షలు తెలుపుతూ వారు ఏర్పాటు చేసిన ఎస్ఎల్బి ఫుడ్ కోర్టు లో నాణ్యమైన సరసమైన ధరలకు టిఫిన్స్ స్నాక్స్ కస్టమరులకు అందే విధంగా చూడాలని, ప్రభుత్వ ఉద్యోగాల కొరకై ఆధారపడకుండా స్వయం ఉపాధికి ఏర్పాటు చేసినందుకు వారికి ప్రత్యేకంగా అభినందనలు తెలుపుతూ ఎటువంటి సహాయ సహకారాలు ఉన్న తనని సంప్రదించాలని అన్నారు. కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నల ప్రవీణ్ ముదిరాజ్, కార్పొరేటర్ దేవేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు గంధం నాగేష్, కోకొండ జగన్ ,ఏడుల కొండలు రెడ్డి, పిట్టల నరేష్, బాణాల నారాయణరెడ్డి, మాస శేఖర్,చర్యల శ్రీనివాస్, రాజ్ కుమార్, ముద్దం శ్రీనివాస్ యాదవ్, రామాంజనేయులు, గౌస్, షఫీ, రవి వర్మ, ఫారూఖ్, యాదగిరి, బాలు, శ్యామ్, ఇలేష్, మొదలగువారు పాల్గొన్నారు.

# దండోరా ఉద్యమానికి పునాది మహిళలే... సదాలక్ష్మి స్ఫూర్తితో ఉద్యమిస్తాం: వంగపల్లి



**తెలంగాణ వీణ/ఓయూ:** దండోరా ఉద్యమానికి పునాది మహిళలే అని,తొలితరం దండోరా ఉద్యమ నాయకురాలు టి.ఎన్ సదాలక్ష్మి స్ఫూర్తితోనే మహిళలు ఉద్యమించాలని మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వంగపల్లి శ్రీనివాస్ మాదిగ పిలుపునిచ్చారు. హైదరాబాదులోని సుప్రభాత్ హోటల్లో రాష్ట్ర సీనియర్ మహిళ నాయకురాలు మేరీ మాదిగ అధ్యక్షతన జరిగిన రాష్ట్ర మాదిగ మహిళల ముఖ్య కార్యకర్త సమావేశాని కి ముఖ్యఅతిథిగా హాజరైన వంగపల్లి పాల్గొని మాట్లాడుతూ... ఎస్సీ వర్గీకరణ అంశాన్ని మొదటగా సమాజానికి చాటిన వ్యక్తుల్లో ప్రదమురాలు మాజీ మంత్రి టి. ఎన్ సదాలక్ష్మి అని ఆమె స్ఫూర్తితోనే దండోరా ఉద్యమం నడుస్తుందన్నారు.సదా లక్ష్మీ స్ఫూర్తితోనే దండోరా ఉద్యమం మాదిగ రిజర్వేషన్ పోరాట సమితిగా రూపాంతరం చెందిందన్నారు.సదాలక్ష్మి అసెంబ్లీలో వర్గీకరణ కావాలని నినదిందించి లాఠి ఓకే బాయ్ దెబ్బలు తిని తన గొంతు విప్పడం వల్ల రాష్ట్రంలో అన్ని రాజకీయ పార్టీలు అండగా నిలబడ్డాయన్నారు.అదేవిధంగా దేశంలో ఏ ఉద్యమాన్ని చూసినా గాని మహిళల పాత్ర చాలా గొప్పదని అని అన్నారు.మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధిస్తారు అని అన్నారు.నాడు బ్రాహ్మణాధిపత్యం తో కూడిన సమాజం మహిళలకు స్వాతంత్రాన్ని నిరాకరించిందని, స్త్రీ బలహీనురాలని చెప్పిందని అన్నారు.తర్వాత స్త్రీలకు విద్యను అందించిన భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళల హక్కులు మానవ హక్కులనిలి ప్రకటించిన సావిత్రిభాయ్ పూలే అన్నారు.ఆమె బ్రాహ్మణాధిపత్యాన్ని వ్యతిరేకిస్తూనే మహిళలకు విద్యను అందించడానికి ఆనాటి సమాజంలో ఉన్న బ్రాహ్మణుల చేత అనేక చిత్కారాలు దాడులను ఎదుర్కొని మహిళలకు విద్యను అందించడం జరిగిందన్నారు. ఆమె కృషి వల్లనే ఈరోజు మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని చెప్పారు.నాటినుండి నేటి వరకు మహిళలు విద్యా ఉద్యోగ ఆర్థిక సామాజిక రాజకీయ సాంస్కృతిక రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని కాబట్టి నాటి సావిత్రిబాయి పూలే నుండి దండోరా ఉద్యమానికి దిక్సూచిగా నిలిచిన సదాలక్ష్మి స్ఫూర్తితోనే పోరాడి జాతి హక్కులు సాధించుకునే విధంగా దండోరా ఉద్యమంలో భాగస్వాములు కావాలని ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర సీనియర్ నాయకులు వరలక్ష్మి,మహేశ్వరి,సుగుణమ్మ,రాధ,సుగుణ, కోర్ కమిటీ సభ్యులు డాక్టర్ మల్లేష్,చిలకమర్తి గణేష్ కొల్లూరి వెంకట్,వెంకటిగల్ల వెంకట్ , ఎల్.నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## భూగర్భ డ్రైనేజీ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** గురువారం బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాయత్రీ నగర్ బ్యాంక్ కాలనీలో జరుగుతున్న భూగర్భ డ్రైనేజీ పనులను బి.యన్ రెడ్డి నగర్ డివిజన్ జిహెచ్ఎంసి కార్పొరేటర్ మొద్దు లచ్చి రెడ్డి, పర్యవేక్షించడం జరిగింది.ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ కాలనీలోని ప్రతి సమస్య త్వరలోనే పరిష్కారం అయ్యే విధంగా కృషి చేస్తానని తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాలనీ అధ్యక్షురాలు సరస్వతి, ప్రధాన కార్యదర్శి ఉపేందర్, వైస్ ప్రెసిడెంట్ రవీందర్ గుప్తా, జాయింట్ సెక్రటరీ మధు, రమేష్ , కార్యవర్గ సభ్యులు మనోహర్, బిక్షమయ్య, కాలనీ సభ్యులు లక్ష్మీపతి, శేఖర్, అంజిరెడ్డి, యాదిరెడ్డి, బాలకృష్ణ, పద్మ, వాణి, రుక్మిణి, కృష్ణకుమారి, కుమారి పార్టీ డివిజన్ ఉపాధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌ను కలిసిన హబ్సిగూడ కార్పొరేటర్ కక్కిరేణి చేతన




**తెలంగాణ వీణ/ఉప్పల్:** గురువారం హబ్సిగూడ డివిజన్ కార్పొరేటర్ కక్కిరేణి చేతన హరీష్ జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్డ్ రోస్‌ని జిహెచ్ఎంసి ఆఫీసులో కలిసి పెండింగ్ లో ఉన్న ఎస్ఎన్‌డిపి ప్రాజెక్టు పనులను కొత్తగా ఇనాగ్రేషన్ అయిన పనులు మూడు నెలలైనా ప్రారంభించకపోవడం కాంట్రాక్టర్లును అడిగిన పెండింగ్ బిల్లులు రావడం లేదని పనులు చేయక పోవడం టౌన్ ప్లానింగ్ సంబంధించిన సమస్య లు ప్రభుత్వ స్థలాలను అధికారులు సకాలంలో పట్టించు కోకపోవడం యూజీడీ కొత్త ప్రాజెక్టు పనులు పెద్ద చెరువు డ్రైనేజ్ వాటర్ చుట్టుపక్కన కాలనీ నుంచి రాకుండా చేయాలని కమిషనర్ కీ కార్పొరేటర్ తో కలిసి చేతన వినతి పత్రం ఇచ్చారు.

## మహిళా సమాఖ్య సంఘాల మీటింగ్‌లో ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి



**తెలంగాణ వీణ/ఉప్పల్:** మల్లాపూర్ డివిజన్ కౌండిన్య భవన్‌లో గురువారం మహిళా సమాఖ్య సంఘం సమావేశం లోఎమ్మెల్యే పాల్గోన్నారు. ఎమ్మెల్యే మాట్లడుతూ మహిళా సమాఖ్య సంఘాలకు అనేకమైనటువంటి సంక్షేమ కార్యక్రమాలు ప్రవేశపెట్టడం జరిగిందని . మహిళా సంఘం సభ్యులు తాము తీసుకున్న రుణాలను సక్రమంగా వడ్డీలు చెల్లిస్తూ రికవరీలు చేసినట్లయితే సంఘాలు బాగుగా అభివృద్ధి చెందుతాయని తమ జీవనోపాధులను కూడా చక్కదిద్దుకోవచ్చునని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమానికి డీసీ ముకుంద్ ,మల్లాపూర్ కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి బి ఆర్ ఎస్ గ్రేటర్ నాయకులు సాయిజేన్ శేకర్ , ప్రాజెక్ట్ ఆఫీసర్ శ్రీనివాస్, ప్రెసిడెంట్ ఊర్మిళ ,ప్రధాన కార్యదర్శి ముంతాజ్ సిఓలు మహిళా సమాఖ్య సంఘాల వారు అధిక సంఖ్యలో పాల్గోన్నారు.



## ఉమామహేశ్వర ఆలయాన్ని దర్శించుకున్న హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి



**తెలంగాణ వీణ/అచ్చంపేట:** అచ్చంపేట మండలం రంగాపూర్ సమీపంలోని శ్రీశైలం ఉత్తర ద్వారమైన ఉమామహేశ్వర ఆలయాన్ని హైదరాబాద్ మేయర్ విజయలక్ష్మి దంపతులు గురువారం దర్శించుకున్నారు . మేయర్ దంపతులకు ఆలయ చైర్మన్ కందూరు సుధాకర్ ,ఈవో శ్రీనివాసరావు, ప్రధాన అర్చకులు వీరయ్య ఘన స్వాగతం పలికారు.ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు .అనంతరం ఆలయ పరిసరాలలో పర్యటించి ప్రకృతి అందాలను వీక్షించారు . ఆలయ పరిసరాలు ఎంతో ఆహ్లాదకరంగా ఉన్నాయని , ప్రశాంత వాతావరణం యాత్రికులను కట్టిపడేస్తుందని అన్నారు. అనంతరం ఆలయ సిబ్బంది మేయర్ దంపతులను శాలువాలతో సన్మానించారు.

## పేద విద్యార్థులకు అండగా రెడ్ క్రాస్

**- రెడ్‌క్రాస్ జిల్లా సెక్రేటరీ రమేశ్ రెడ్డి**



**తెలంగాణ వీణ/అచ్చంపేట:** పేద విద్యార్థులకు అన్ని విదాలుగా ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ నాగర్ కర్నూల్ జిల్లా సెక్రేటరీ రమేశ్ రెడ్డి అన్నారు. గురువారం ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ఆధ్వర్యంలో అచ్చంపేట బాలసదన్ చిన్నారులకు దుప్పట్లను పంపిణి చేశారు. ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ బాలసదన్ లోని 50 మంది కి దుప్పట్ల పంపిణీ చేయడం జరిగిందని, చిన్నారుల చదువుకు అవసరమైన పుస్తకాలు , నోటు బుక్స్ , వైద్య సేవలలాంటివి ఏవిధమైన సహాయం అవసరమైన రెడ్ క్రాస్ ఎప్పుడు ముందు ఉంటుందని ఈ సంధ్బంగా ఆశ్రమ నిర్వాహకులకు సూచించారు. చిన్నారులు మరింత బాధ్యతతో ఇష్టపడి చదివాలని, మీరు కూడా మరింత మందికి సేవచేసే ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. అనంతరం లేనిటి ఫౌండేషన్ లోని వృద్ధాశ్రమం లోని వృద్దులకు దుప్పట్లను పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్మన్ శ్రీధర్, యూత్ రెడ్ క్రాస్ జిల్లా కన్వీనర్ కుమర్, రెడ్ క్రాస్ సభ్యులు అశోక్ ప్రసాద్, లోక్య నాయక్, కృష్ణ రావు, హన్మంత్ , చైల్డ్ వెల్ఫేర్ కమిటి సభ్యురాలు ప్రసన్న, డి.సి.టి.ఓ. నీరంజన్ , సుదర్శన్, బాలసదన్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి..

**- ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్**

**తెలంగాణ వీణ/ద్వారకా తిరుమల:** ఆయిల్ పామ్ రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా కార్యదర్శి కె.శ్రీనివాస్ డిమాండ్ చేశారు.గురువారం ద్వారకాతిరుమల మండలం ఎం.నాగులపల్లి లో రైతు సంఘం నాయకులు పర్యటన చేసి ఆయిల్ పామ్ రైతుల సమస్యలను రైతులను అడిగి తెలుసుకున్నారు.ఈ సందర్భంగా కె.శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ విధానాలు వలన ఆయిల్ పామ్ రైతులు నష్టపోతున్నారని చెప్పారు. 46 శాతంగా ఉన్న దిగుమతి సుంకాన్ని కేంద్రం పూర్తిగా ఎత్తివేయడం వలన క్రూడ్ పామాయిల్ దిగుమతి అవడం వలన ఆయిల్ పామ్ గెలల ధర తగ్గిపోయి రైతులు నష్టపోతున్నా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పట్టించుకోకపోవడం దారుణమని విమర్శించారు. గత ఏడాది టన్ను గెలల ధర రూ.23 వేలు ఉండగా రూ.12,400 లకు పడిపోయిందన్నారు. పెరిగిన ఉత్పత్తి ఖర్చులు రీత్యా రూ.18 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గిట్టుబాటు ధర కోసం అయిల్ పామ్ రైతులు ఆందోళనలకు సమాయత్తం కావాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి కట్టా భాస్కరరావు, బోయపాటి సత్యనారాయణ, తుంపాటి మురళీ, నీలప్రోలు కృష్ణ, నల్లూరి గాంధీ, టి.సుందరరావు తదితరులు పాల్గొన్నారు.



## 14వ జాతీయ ఓటర్ల దినోత్సవం వేడుకలు



**తెలంగాణ వీణ/చింతలపూడి:** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల యందు రాజనీతి శాస్త్ర అధ్యాపకులు కె.హరి ప్రసాద్ ఏర్పాటు చేయడం జరిగినది ఈ కార్యక్రమ అధ్యక్షులు కళాశాల ప్రిన్సిపల్ డా.పి. శ్రీనివాసరావుమాట్లాడుతూ దేశంలో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడం అప్పటి రాష్ట్రపతి ప్రతిభా పాటిల్ 2011లో ప్రారంభించారు. దేశంలో తొలిసారిగా 2011లో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవాలి అని ఇందుకోసం జనవరి 25, వ తేదీని ఎంచుకున్నారు. అప్పటి నుంచి ప్రతి సంవత్సరం జనవరి 25 న జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటున్నాము అని ఈ సంవ త్సరం అంటే 2024లో భారత్ తన 14,వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకుంటోంది అనిబ్రిటీష్ పాలనలో 200 సంవత్సరాల బానిసత్వం తర్వాత భారత్ 1947లో స్వాతంత్రం పొందింది. మూడేళ్ల తర్వాత, అంటే 1950 జనవరి 26,న దేశ రాజ్యాంగం అమలులోకి వచ్చింది. దేశంలో ఎన్నికల సంఘాన్ని జనవరి 25, 1950న స్థాపించారు. దీంతో జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని జరుపుకోవడానికి జనవరి 25 ని ఎంచుకున్నారు అని తెలియచేసారు. వైస్ ప్రిన్సిపల్ నరేంద్ర కుమార్ గారు మాటా ్లడుతూ ఏ దేశమైనా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడంలో ఓటర్లు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. ప్రజాస్వామ్య పునాదులను పటిష్టం చేసేందుకు ఓటు పనిచేస్తుంది అనితెలిపెను.హరి ప్రసాద్ మాట్లాడుతూ దేశంలోని యువతను ఓటు వేయమని ప్రోత్సహించడం, ఓటరు జాబితాలో కొత్త ఓటర్లను చేర్చడం జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రధాన లక్ష్యం అని తెలియచేసినారు.అధ్యాపకులు దేవానంద్, శ్రీనివాస్,సంతోష్,సుందర్ ఇతర అధ్యాపక, విద్యార్దిని,విద్యార్థులు పాల్గొనడం జరిగినది.

## కాంగ్రెస్ బూత్ లెవల్ ఏజెంట్స్ సమావేశానికి వెళ్లిన కాంగ్రెస్ శ్రేణులు





**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కొత్తగూడెం మండలం పాల్వంచ సుజాతనగర్ పలు మండలాల నుంచి భారీ సంఖ్యలో హైదరాబాదు ఎల్బీ స్టేడియంలో జరిగే రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ బూతు లెవెల్ ఏజెంట్ ల సమావేశానికి జిల్లా వ్యాప్తంగా గురువారం కాంగ్రెస్ పార్ట్ శ్రేణులు, మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అభిమానులు భారీ సంఖ్యలో హైదరాబాద్ కు బయలుదేరారు. సమావేశానికి బయలుదేరిన వాహనాలకు కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు తూము చౌదరి,ఆళ్ల మురళి, దేవి ప్రసన్న, కొత్వాల శ్రీనివాసరావు, ముత్తయ్యలు జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు పెద్దబాబు, చింతలపూడి శేఖర్ భాగం మోహన్ రావు, పాల సత్యనారాయణ రెడ్డి, బాల ప్రసాద్, ఎండి గౌస్ అయూబ్ ఖాన్ కుంచె వెంకటేష్, కనకరాజు, దుంపల రాజేష్, మధుసూదన్ రావు, సుమన్, ఎండి.రజాక్, ఎండి.కమర్ తో పాటు పలువురు వెళ్లారు.

## చలో హైదరాబాద్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ కన్వీనర్ కార్యక్రమంలో నాయకులు



**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి :** పరకాల నియోజకవర్గంలో నుండి హైదరాబాద్ ఎల్. బి. స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ శిబిరం లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముఖ్య అతిథిగా జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే విచ్చేశారు ఈ సమావేశానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆధ్వర్యంలో వారి ఆదేశాల మేరకు పాల్గొన్న పరకాల మున్సిపాలిటీ లోని పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీ యూత్ పట్టణ అధ్యక్షుడు మచ్చ సుమన్ 4వ వార్డు అధ్యక్షుడు బొచ్చు కుమార్ మహరాజ్ 19వ వార్డు అధ్యక్షుడు జెరుపోతుల గోపి 5వ వార్డు అధ్యక్షుడు గడ్డం చిరంజీవి ఏకు సారయ్య ఏకు మనోజ్ పసుల శ్రీనివాస్ రంజాన్ ఆలీ బి చంద్రమౌళి అన్ని డివిజన్ అధ్యక్షులు మరియు మహిళ అధ్యక్షులు బూత్ కన్వీనర్లు మరియు కాంగ్రెస్ నాయకులు యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## కిరణా షాప్‌లో మద్యం అమ్మకాలు




**తెలంగాణ వీణ/ఏలూరు క్రైమ్:** జిల్లా పరిధిలోని కుక్కునూరు గ్రామంలో అక్రమ మద్యం అమ్ముతున్న కిరాణా షాపుపై పోలీసులు దాడి చేసిన వైనం గురువారం జరిగింది. లక్షలాది రూపాయలు విలువైన మద్యం శేషాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఆదేశాలపై కుక్కునూరు సిఐ శ్రీనివాసరావు వారి యొక్క సిబ్బంది తో కలిసి కట్టుకూట్టు గ్రామంలో ముత్తుపోయిన రాంబాబు కిరణా షాపులో తనిఖీలు నిర్వహించగా అతని ఇంటిలో తెలంగాణ రాష్ట్రానికి చెందిన 164 మద్యం సీసాలు 371 బీరు సీసాలను స్వాధీనం చేసుకొని అతనిపై వేలేరుపాడు పోలీస్స్టేషన్లో కేసు నమోదు చేసినారు.

## ఓటు వజ్రాయుధం



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:**జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా రామవరం సుభాస్ చంద్రబోస్ నగర్ లో ఉన్న మోడ్రన్ ఇఖ్రా స్కూల్‌లో గురువారం అవగాహన ఓటు పై సదస్సు నిర్వహించారు.ప్రజాస్వామ్య వ్యవస్థకు ఓటే మూలాధారమని అలాంటి ఓటు విషయంలో ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా కుల మతాలకు అతీతంగా మంచి పాలకులను ఎన్నుకోవడానికి తప్పనిసరిగా వినియోగించుకునేలా మన చుట్టూ ఉన్న వారిని ప్రేరేపించాలని విద్యార్థుల చేత ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ ఓటు అనేది వజ్రాయుధం లాంటిదని దానిని సద్వినియోగం చేసుకొని మంచి పాలకులను ఎన్నుకోవలసిన అవసరం ఉందన్నారు. మంచి పాలకులు ఉంటేనే దేశ అభివృద్ధి జరుగుతుందని దీనిని గమనించి విద్యార్థులు ఓటుపై అవగాహన చేసుకుని ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు పర్వీన్ సుల్తానా, టీచర్లు సల్మా, శిరిషా, నీలా, కృష్ణ కుమారి, నసరత్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం సిండికేట్ దందాపై ఉక్కుపాదం మోపండి

**- ఎస్పీ రోహిత్ రాజుకు కామేష్ పిర్యాదు**

**- నూతనంగా భాధ్యతలు స్వీకరించిన ఎస్పీకి సన్మానం**



**తెలంగాణ వీణ/భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో:** కొత్తగూడెం నియోజకవర్గంలో నిబంధనలు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని బహుజన్ సమాజ్ పార్టీ పార్లమెంట్ జోనల్ ఇంచార్జ్ యెర్రా కామేష్ కోరారు. గురువారం పార్టీ శ్రేణులతో కలిసి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సూపరింటెండెంట్ గా భాధ్యతలు స్వీకరించిన రోహిత్ రాజ్ కు అభినందనలు తెలిపి నిబంధనలకు విరుద్ధంగా మద్యం సిండికేట్ వ్యాపారం నిర్వహిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలని లిఖితపూర్వకంగా పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా కామేష్ మాట్లాడుతూ కొత్తగూడెం పాల్వంచ రామవరం సుజాతనగర్ ప్రాంతాలలో ఎక్సైజ్ అధికారులరాజకీయ నాయకుల అండదండలతో మద్యం వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి స్టాక్ పాయింట్లను ఇష్టారీతిన ఏర్పాటు చేసుకొని అక్కడి నుండి అధిక ధరలకు మద్యం సరఫరా చేస్తున్నారని సదరు స్టాక్ పాయింట్ల నుండి బెల్ట్ షాప్ లకు మద్యం సరఫరా చేయడం మూలంగా గ్రామీణ ప్రాంతాల్లో తరచూ గొడవలు జరిగి లా అండ్ ఆర్డర్ సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయన్నారు. నిబంధనలకు విరుద్ధంగా మద్యం అమ్మకాలు చేస్తున్న వారిని గుర్తించి వారి లైసెన్స్ రద్దు చేసి సదరు వ్యక్తులపై పిడి యాక్ట్ నమోదు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ నాగుల రవికుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు చేనిగరపు నిరంజన్ కుమార్, సాయి తదితరులు పాల్గొన్నారు.

## నియోజకవర్గ పరిచయ వేదికలో రాష్ట్ర హెూమ్ శాఖ మంత్రి తానేటి వనిత



**తెలంగాణ వీణ/ద్వారకాతిరుమల:** ద్వారకాతిరుమల మండలం గోపాలపురం నియోజకవర్గానికి నూతన ఇంచార్జిగా నియమించబడినరాష్ట్ర హెూంశాఖ శాఖ మంత్రి తానేటి వనిత కు ఘన స్వాగతం పలికిన మండల ఎంపిపిబొండాడ మోహిని వెంకన్నబాబు ఆధ్వర్యంలో మండల లోని అన్ని గ్రామల వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పొలసానిపల్లి హైవే వద్ద ఘన స్వాగతం పలికారు. అంతరం ద్వారకాతిరుమల వరకు భారీ బైక్ కారుల ర్యాలీతో బయలుదేరి గ్రామంలోని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గ్రహానికి, వైయస్ రాజశేఖర్ రెడ్డి కి విగ్రహాలకు పూలమాలవేసి అనంతరం సభలో పాల్గొని నియోజకవర్గంలో ఇంచార్జ్ తానేటి వనిత పరిచయవేదికు ముఖ్యఅతిథిగా మంత్రి ఎంపీ మిధున రెడ్డి,జగ్గంపూడి రాజా,ఎమ్మెల్సీ కవరు శ్రీనివాస్, వైఎస్ఆర్సిపి పరిశీలకులు గన్నమనేని వెంకటేశ్వరరావు (జివి ) గోపాలపురం ఎమ్మెల్యే తలారి వెంకట్రావు ఈ సభలో పాల్గొన్నారు. కాపు కళ్యాణ మండపం ఎదురుగా వున్న స్థలంలో ఏర్పాటుచేసిన బహిరంగ సభ పరిచయ వేదికకు భారీగా సుమారు 5వేల మంది వైఎస్ఆర్సిపి పార్టీ శ్రేణులు వైఎస్ఆర్సిపి నాయకులు వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు సభలో నాయకులు మాట్లాడుతూ పుట్టింటికి వచ్చిన వనితమ్మ అని సంబోధిస్తూ అఖండ మెజార్టీతో గెలిపించాలని కోరారు. అనంతరం వనిత ప్రసంగిస్తూ జగనన్న ప్రభుత్వంలో జరుగు పథకాలు నవరత్నాలను సభలో హాజరైన వారికి వివరించారు. సభకు హాజరైన వారికి విందును ఏర్పాటు చేశారు. ఈ క్రమంలో నియోజకవర్గంలోని మండలాలు గ్రామాలు నుండి నాయకులు వైఎస్ఆర్సిపి అభిమానులు కార్యకర్తలు భారీగా తరలివచ్చారు.

## చలో హైదరాబాద్ కార్యక్రమానికి భారీ బహిరంగ సభకు తరలి వెళ్ళిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**తెలంగాణ వీణ/వరంగల్ ప్రతినిధి:** వరంగల్ తూర్పు నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో బూత్ లెవెల్ కన్వీనర్ శిక్షణ శిబిరానికి బయలు దేరారు,తెలంగాణ రాష్ట్ర పీసీసీ సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో గురువారం హైదరాబాద్ ఎల్. బి. స్టేడియంలో తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బూత్ లెవల్ కన్వీనర్ల శిక్షణ అధ్యక్షుల సమావేశానికి ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే హాజరు కానున్నారు. వరంగల్ తూర్పు శాసనసభ్యులు మంత్రి కొండా సురేఖ ఆదేశాల మేరకు ఈ శిబిరంలో వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నల్గొండ రమేష్ ,20వ డివిజన్ కార్పొరేటర్ గుండేటి నరేందర్ కుమార్ అన్ని డివిజన్ అధ్యక్షులు మాజీ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గొరంటాల రాజు మారేడు నర్సయ్య కుసుమ ఉమేష్ బొట్ల సదానందం ఎండి అఫ్జల్ కొమ్ముల సందీప్ కుమార్ రెడ్డి మల్లస్వామి షేక్ ఫరీదా ఎండి బాబా గోల్కొండ వెంకటేశ్వర్లు కోమాకుల కుమార్ ఈదునూరి అజయ్ ఎండి ఖలీల్ మరియు మహిళ అధ్యక్షులు,బూత్ కన్వీనర్లు మరియు కాంగ్రెస్ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.



## తొలి ఇన్నింగ్స్‌లో 246పరుగులకు ఇంగ్లండ్ ఆలౌట్..



తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ జట్టు 246పరుగులకు ఆలౌట్ అయ్యింది. గురువారం హైద రాబాద్ ఉప్పల్ స్టేడియంలో భారత్-ఇంగ్లాండ్ మధ్య తొలి టెస్టు జరుగుతుంది. టాస్ గెలిచిన ఇంగ్లండ్ బ్యాటింగ్ చేపట్టింది. మొదటి రోజు తొలి ఇన్నింగ్స్ ప్రార ంభించిన ఇంగ్లాండ్ 64.3 ఓవర్ల లో 215 పరుగులకే పరిమి తమైంది.ఇంగ్లండ్ బ్యాట్స్‌ మెన్స్ బెన్ స్టోక్స్ (70) ఒక్కడే అర్ధశ తకంతో రాణించాడు. బెయిర్ స్టో 37 పరుగులు, డకెట్ 35 పరుగులు, జోరూట్ 29 పరు గులు చేశారు. టీమిండియా బౌలర్లలో అశ్విన్, రవీంద్ర జడేజాలు చెరో మూడు వికెట్లు పడగొట్టగా.. బుమ్రా, అక్షర్ పటేల్‌లు తలో రెండు వికెట్లు తీశారు.

## డోప్ పరీక్షలో దొరికిన క్రికెటర్లపై కొరడా.. నిషేధం విధించిన జింబాబ్వే బోర్డు



జింబాబ్వే క్రికెట్ బోర్డు ఇద్దరు ఆటగాళ్లపై నిషేధం విధించింది. డోప్ పరీక్షలో పట్టుబడిన ఆల్‌రౌండర్లు వెస్లీ మధేవెరె, బ్రాండన్ మవుతాలపై నాలుగు నెలల నిషేధం విధిస్తూ ప్రకటన విడుదల చేసింది. అంతేకాదు వీళ్ల మూడు నెలల జీతంలో సగం కోత వేయనున్నట్టు తెలిపింది. జనవరి నుంచి అమలులోకి వస్తుందని బోర్డు వెల్లడించింది.డోప్ పరీక్షలో దొరికిపోయిన మరో ఆటగాడు కెవిన్ కసుంజాను ఇప్పటికే అన్ని క్రికెట్ కార్యకలాపాల నుంచి తప్పించారు. అతడు త్వరలోనే క్రమశిక్షణ కమిటీ ముందు హాజరుకానున్నాడు. ఆ తర్వాతే అతడిపై నిషేధం విధించే అవకాశం ఉంది.

## అశ్విన్ - జడేజాల అరుదైన ఘనత.. జంబో-భజ్జీ రికార్డు బ్రేక్.. భారత్ నుంచి వాళ్లిద్దరే..



భారత్ – ఇంగ్లండ్ మధ్య హైదరాబాద్‌లోని ఉప్పల్ వేదికగా జరుగుతున్న తొలి టెస్టులో టీమిండియా సీనియర్ స్పిన్ ద్వయం రవిచంద్రన్ అశ్విన్ – రవీంద్ర జడేజాలు అరుదైన ఘనత సాధించారు. ఈ ఇద్దరూ కలిసి టెస్టులలో భారత్ తరపున అత్యధిక వికెట్లు తీసిన జోడీగా అవతరించారు. ఉప్పల్ టెస్టులో ఈ ఇద్దరూ తలా మూడు వికెట్లు తీశారు. తద్వారా టెస్టులలో ఈ జోడీ కలిసి 506 వికెట్లను సాధించింది. దీంతో టెస్టులలో జంబో (కుంబ్లే) – భజ్జీ (హర్భజన్)లు గతంలో సాధించిన 501 వికెట్ల రికార్డు (56 టెస్టులలో) ను యాష్ – జడ్డూలు అధిగమించారు.భారత్ నుంచి అత్యధిక వికెట్లు తీసిన జోడీలో అగ్రస్థానం సాధించిన అశ్విన్ – జడేజా ద్వయం.. 50 టెస్టులలోనే ఈ ఘనత సాధించడం గమనార్హం. 506 వికెట్లలో అశ్విన్ 277 వికెట్లు తీయగా జడ్డూ 229 వికెట్లు సాధించాడు.

## ముషీర్ ఖాన్ శతకం.. యువ భారత్‌కు రెండో విజయం



**బ్లొయెమ్‌ఫొంటెన్:** అండర్19 ప్రపంచకప్‌లో భారత్ వరుసగా రెండో విజయం నమోదు చేసింది. గురువారం జరిగిన గ్రూప్‌ఎ మ్యాచ్‌లో టీమిండియా 201 పరుగుల భారీ తేడాతో ఐర్లాండ్‌పై సాధించింది. తొలుత బ్యాటింగ్ చేసిన భారత్ 50 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 301 పరుగుల భారీ స్కోరును సాధించింది. తర్వాత బ్యాటింగ్‌కు దిగిన ఐర్లాండ్ 29.4 ఓవర్లలో 100 పరుగులకే కుప్పకూలింది.డానియల్ ఫోర్కిన్ 27 (నాటౌట్), ఒలివర్ రిలే (15), ఓపెనర్లు జోర్డాన్ నీల్ (11), రియాన్ హంటర్ (13) మాత్రమే రెండంకెల స్కోరును అందుకున్నారు. భారత బౌలర్లలో నమన్ తివారీ నాలుగు, సౌమి పాండే మూడు వికెట్లు తీశారు. అంతకుముందు తొలుత బ్యాటింగ్ చేసిన టీమిండియాను ముషీర్ ఖాన్ (118) సెంచరీతో ఆదుకున్నాడు. కెప్టెన్ ఉదయ్ శరణ్ (75) తనవంతు పాత్ర పోషించాడు.

## కరోనా వచ్చినా మ్యాచ్ ఆడుతున్న గ్రీన్.. ఆటాడుకుంటున్న సహచర క్రికెటర్లు

స్వదేశంలో వెస్టిండీస్‌తో రెండో టెస్టు ఆడుతున్న ఆస్ట్రేలియా క్రికెట్ జట్టు.. కరోనా వచ్చినా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌తో పాటు స్టార్ బ్యాటర్ ట్రావిస్ హెడ్, హెడ్‌కోచ్ మెక్‌డొనాల్డ్‌లు ఈ టెస్టుకు అందుబాటులో ఉన్నారు. గ్రీన్, హెడ్ ఫీల్డ్‌లో ఉండగా మెక్‌డొనాల్డ్ డగౌట్‌లో విధులు నిర్వర్తిస్తున్నాడు. అయితే ఆసీస్ బౌలర్లు వికెట్లు తీసి సహచర క్రికెటర్లు సెలబ్రేషన్స్ చేసుకుంటున్నా గ్రీన్‌ను మాత్రం పక్కనబెడుతున్నారు. నువ్వు మా దగ్గరికి రాకురా బాబు. ఆ కరోనాను మాకు అంటించకు..! అంటూ ఆటపట్టిస్తున్నారు. ఆసీస్ బౌలర్ జోష్ హెజిల్‌వుడ్ అయితే ఏకంగా గ్రీన్‌ను 'నువ్వు పక్కకుపో..' అంటూ సంజ్ఞలు చేశాడు. ఇందుకు సంబంధించిన వీడియో ప్రస్తుతం నెట్టింట వైరల్ అవుతున్నది.కోవిడ్-19కు గురైనా గ్రీన్ రెండో టెస్టు ఆడుతున్నాడు. అవసరమైన నిబంధనలను పాటిస్తూ అతడు మ్యాచ్ ఆడేందుకు క్రికెట్ ఆస్ట్రేలియా (సీఏ) అనుమతినిచ్చింది. మ్యాచ్ ఆరంభ సమయంలో జాతీయ గీతం ఆలపించేప్పుడు గ్రీన్.. మిగిలిన క్రికెటర్లకు కొంత గ్యాప్ ఇచ్చి పాల్గొన్నాడు. ఇక హెజిల్‌వుడ్ విండీస్ సారథి క్రెయిగ్ బ్రాత్‌వైట్ (4)ను ఔట్ చేయగానే ఆసీస్ ప్లేయర్లంతా సెలబ్రేట్ చేసుకోవడానికి ముందుకొచ్చారు. వారితో పాటు గ్రీన్ హెజిల్‌వుడ్‌కు చేరువగా వచ్చాడు. అప్పుడు హెజిల్‌వుడ్.. 'నువ్వు దగ్గరకు రాకు.. దూరం పో' అంటూ సంజ్ఞ చేశాడు. అప్పుడు గ్రీన్ కూడా 'ఓకే.. ఓకే.. వెళ్తున్నా' అంటూ అక్కడ్నుంచి దూరం జరిగాడు.



## ఒకేరోజు అన్నాతమ్ముళ్ల సెంచరీలు.. ఫ్యామిలీ ఫుల్ హ్యాపీ

గడిచిన రెండేండ్లుగా భారత జట్టులోకి ఎంట్రీ కోసం ఆరాటపడుతున్న సర్ఫరాజ్ ఖాన్ తనకు దొరికిన ప్రతీ అవకాశాన్ని చక్కగా వినియోగించుకుంటున్నాడు. దేశవాళీతో పాటు ఇటీవలే ఇండియా 'ఏ' జట్టుకు ఆడుతున్న సర్ఫరాజ్.. ఇంగ్లండ్ లయన్స్‌తో జరుగుతున్న రెండో అనధికారిక టెస్టులోనూ ఇరగదీశాడు. అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో సర్ఫరాజ్ (160 బంతుల్లో 161, 18 ఫోర్లు, 5 సిక్సర్లు) భారీ స్కోరు చేశాడు. అయితే సర్ఫరాజ్ ఫ్యామిలీకి మరో గుడ్ న్యూస్ కూడా అందింది.అండర్ -19 వరల్డ్ కప్‌లో భాగంగా భారత్ తరఫున ఆడుతున్న సర్ఫరాజ్ తమ్ముడు ముషీర్ ఖాన్ (106 బంతుల్లో 118, 9 ఫోర్లు, 4 సిక్సర్లు) కూడా సెంచరీ బాదాడు. ఈ ఇద్దరూ ఒకే రోజు సెంచరీ చేయడంతో వీళ్ల తండ్రి, కోచ్‌గానూ ఉన్న నౌషద్ ఖాన్ ఫుల్ హ్యాపీగా ఫీలవుతున్నాడు. బంగ్లాదేశ్‌తో ఇటీవలే ముగిసిన మ్యాచ్‌లో బ్యాటింగ్‌లో విఫలమైనా బౌలింగ్‌లో అదరగొట్టిన ముషీర్.. తాజాగా ఐర్లాండ్‌తో బ్యాటింగ్‌లోనూ మెరిశాడు.



## గాఫ్‌కు షాకిచ్చిన సబలెంక.. ఫైనల్‌లో చైనా అమ్మాయితో ఢీ



అమెరికా యువ సంచలనం, నాలుగో సీడ్ కోకో గాఫ్‌కు ఆస్ట్రేలియా ఓపెన్‌లో భారీ షాక్ తగిలింది. సెమీస్ వరకూ అప్రతిహాత విజయాలతో సాగిన గాఫ్ పోరాటం తుది మెట్టుకు ముందే ఆగిపోయింది. డిఫెండింగ్ ఛాంపియన్, రెండో సీడ్ అరీనా సబలెంకతో ముగిసిన మ్యాచ్‌లో గాఫ్‌కు ఓటమి తప్పలేదు. గురువారం మెల్‌బోర్న్‌లోని రాడ్‌లీవర్ ఎరీనా వేదికగా జరిగిన మహిళల సింగిల్స్ సెమీ ఫైనల్ మ్యాచ్‌లో గాఫ్.. 6-7 (2-7), 4-6 తేడాతో సబలెంక చేతిలో ఓడిపోయింది. మరో సెమీస్‌లో చైనాకు చెందిన 21 ఏండ్ల అమ్మాయి, 12వ సీడ్ కెన్విన్ జెంగ్.. 6-4, 6-4 తేడాతో దయానా యస్త్రమ్‌స్క (ఉక్రెయిన్)ను ఓడించి ఫైనల్‌లో అడుగుపెట్టింది.తాజా విజయంతో సబలెంక.. గతేడాది యూఎస్ ఓపెన్ ఫైనల్స్‌లో గాఫ్‌పై ఎదురైన ఓటమికి బదులు తీర్చుకున్నట్లైంది. ఆమెకు ఆస్ట్రేలియా ఓపెన్‌లో వరుసగా ఇది రెండో ఫైనల్. తద్వారా 2016, 2017 తర్వాత వరుసగా రెండేండ్లు ఆస్ట్రేలియా ఓపెన్ ఫైనల్ చేరిన క్రీడాకారిణిగా రికార్డులకెక్కింది.

## నేనింకా వీడ్కోలు పలకలేదు.. నా మాటల్ని తప్పుగా అర్థం చేసుకున్నారు



భారత స్టార్ బాక్సర్ మేరీకోమ్ వీడ్కోలు వార్తలపై స్పందించింది. తాను ఇంకా ఆటకు రిటైర్మెంట్ పలకలేదని, మీడియాలో తనపై వస్తున్న వార్తలన్నీ అబద్దాలేనని బాక్సింగ్ లెజెండ్ తెలిపింది. 'మీడియా మిత్రులారా.. నేనింకా వీడ్కోలు పలకలేదు. నా మాటల్ని మీరు మరోలా అర్థం చేసుకున్నారు. ఒకవేళ రిటైర్మెంట్ ప్రకటించాలి అనుకున్నప్పుడు కచ్చితంగా మీడియా ముందుకు వచ్చి నా నిర్ణయాన్ని ప్రకటిస్తాను' అని గురువారం ఈ మణిపూర్ మణిపూస వివరణ ఇచ్చింది.'బుధవారం నేను ఒక స్కూల్ ఫంక్షన్‌కు వెళ్లాను. అక్కడ వాళ్లలో స్ఫూర్తి నింపాలనే ఉద్దేశంతో నాకు ఇంకా ఆటలో చాలా సాధించాలని ఉంది. కానీ నా వయసు కారణంగా ఒలింపిక్స్‌లో ఆడలేను. ఇప్పటికీ నేను ఫిట్‌నెస్‌పై దృష్టి పెడుతున్నా. రింగ్ నుంచి వైదొలగాలి అనిపించిన రోజున మీ అందరితో ఆ విషయాన్ని పంచుకుంటా అని అన్నాను. కానీ మీడియావాళ్లు మాత్రం ఏకంగా నేను రిటైర్మెంట్ ప్రకటించాను అన్నట్టు రాశరు' అని 41 ఏండ్ల మేరీకోమ్ వెల్లడించింది.

## డేటింగ్‌లో ఉన్నది నిజమే.. కానీ అతడుకాదు: బాలీవుడ్ ఫైర్‌బ్రాండ్ కంగనా



గత సంవత్సరం వరుస సినిమాలతో తెరపై సందడి చేసినప్పటికీ ఆశించిన స్థాయిలో మెప్పించలేకపోయింది బాలీవుడ్ హీరోయిన్ కంగనా రనౌత్. ఆ లోటును తీర్చేయడానికి త్వరలో 'ఎమర్జెన్సీ' సినిమాతో అభిమానుల ముందుకు వస్తోంది. ఆమె ప్రధాన పాత్రలో నటిస్తూ స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న చిత్రమే 'ఎమర్జెన్సీ'. ఇందుకు సంబంధించిన ఓ కొత్త పోస్టర్‌ను సైతం ఆమె సామాజిక మాధ్యమాల వేదికగా పంచుకుంది. 'భారతదేశంలో చీకటి క్షణాల వెనుక ఉన్న కథను తెలుసుకోండి. చరిత్రలో ఎక్కువ భయపడిన, భయపెట్టిన ప్రధానమంత్రిని జూన్ 14న థియేటర్లలో చూడండి' అంటూ వ్యాఖ్యల్ని జోడించింది. ఈ సినిమాలో దివంగత ప్రధానమంత్రి ఇందిరా గాంధీ పాత్రలో కనిపించనుంది కంగనా.ఇదిలావుండగా ఆమె తాజాగా చేసిన మరో పోస్ట్ నెట్టింట ఆసక్తికర చర్చకు దారి తీసింది. ఈజ్ మై ట్రిప్ వ్యవస్థాపకుల్లో ఒకరైన నిషాంత్ పిట్టితో తాను రిలేషన్‌లో ఉన్నట్లు వస్తున్న వార్తలపై కంగనా రనౌత్ స్పందించారు. అవన్నీ వదంతులు మాత్రమేనని కొట్టిపారేశారు. 'దయచేసి అసత్య ప్రచారం చేయకండి. ఇదే నా విన్నపం. నిషాంత్‌కి పెళ్లయింది. ఆయన వైవాహిక జీవితం సంతోషంగా ఉంది. నేను వేరే వ్యక్తితో డేటింగ్‌లో ఉన్నా. సరైన సమయం కోసం ఎదురుచూడండి. దయచేసి మమ్మల్ని ఇబ్బంది పెట్టకండి. ఇద్దరు వ్యక్తులు కలిసి ఫొటోలు దిగినంత మాత్రాన వారి గురించి ఇలా మాట్లాడటం సబబు కాదు. మళ్లీ ఇలా చేయొద్దు' అని ఆమె కోరారు. ఇటీవల ఆమె ఓ వ్యక్తితో కలిసి ముంబయి వీధుల్లో చక్కర్లు కొట్టారు. ఆ ఫొటోలు నెట్టింట వైరల్‌గా మారాయి. అతను తన హెయిర్ ట్కస్టైలిష్ట్ అని సోషల్ మీడియా వేదికగా తెలిపారు.

## అసోంలో కామాఖ్య అమ్మవారిని దర్శించుకున్న మిల్కీ బ్యూటీ తమన్నా



భారతదేశంలోని అత్యంత అరుదైన శక్తిపీఠాల్లో కామాఖ్య ఆలయం ఒకటి. జనన మరణాల నుండి విముక్తి కోరుకునే అనేక మంది స్త్రీ పురుషులు ఈ మందిరం వద్ద కామాఖ్య అమ్మవారి దయ కోసం ప్రార్ధించేవారు. అస్సాం రాష్ట్రంలోని కామరూప్ జిల్లాలో గువాహటి పట్టణంలో కామగిరి అని పిలువబడే నీలాచల్ కొండపై ఈ ఆలయం ఉంది. అయితే తాజాగా ఈ అమ్మవారిని సౌత్ హీరోయిన్ తమన్నా దర్శించుకున్నారు. ఆలయం వద్దకు చేరుకున్న తమన్నాకు అర్చకులు ఘన స్వాగతం పలికారు. కామాఖ్య ఆలయంలో తమన్నా ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తమన్నా కుటుంబసభ్యులు కూడా పాల్గొన్నారు. దీనికి సంబంధించిన ఫొటోలను తమన్నా సోషల్ మీడియా వేదికగా పోస్ట్ చేసింది.ఇక ఈ ఆలయం చరిత్ర చూసుకుంటే.. మహాశివుని భార్య అయిన సతీదేవి జననేంద్రియం ఇక్కడ పడిందని పురాణలు చెబుతున్నాయి. సతీదేవి ఆత్మాహుతి చేసుకుని మరణించిన తరువాత విష్ణువు ఆమె శరీరాన్ని 50 ముక్కలుగా ఖండిస్తాడు. ఆ శరీర భాగాలు ఈ భూమిపై అనేక చోట్ల పడ్డాయి. అలా అమ్మవారి యోని భాగం ఇక్కడ పడింది. అందుకే ఈ ఆలయాన్ని యోని దేవాలయం, కామాఖ్య దేవాలయం అని పిలుస్తారు. పరమశివుడు ఇక్కడ శక్తి ఆలయాన్ని నిర్మించినట్లు చెబుతారు. పెళ్లి కానీ అమ్మాయిలు కామాఖ్య అమ్మవారిని దర్శించుకుంటే త్వరలోనే పెళ్లి జరుగుతుందని ఇక్కడి వారి నమ్మకం.

## నా సామి రంగ డైరెక్టర్ విజయ్ బిన్నికి డ్యాన్సర్ల సత్కారం



కొరియోగ్రాఫర్ విజయ్ బిన్ని డైరెక్టర్‌గా ఎంట్రీ ఇచ్చిన చిత్రం నా సామి రంగ . టాలీవుడ్ యాక్టర్ అక్కినేని నాగార్జున హీరోగా నటించిన ఈ చిత్రంలో అమిగోస్ ఫేం ఆషికా రంగనాథ్ ఫీ మేల్ లీడ్ రోల్ పోషించింది. అల్లరి నరేశ్, రాజ్ తరుణ్ కీలక పాత్రల్లో నటించారు. సంక్రాంతి కానుకగా జనవరి 14న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదలైన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద మంచి వసూళ్లతో దూసుకెళ్తోంది.విజయ్ బిన్ని డైరెక్టర్‌గా ఎంట్రీలోనే సూపర్ హిట్టందుకున్నాడు. ఈ నేపథ్యంలో టాలీవుడ్ డ్యాన్సర్స్ యూనియన్ విజయ్ బిన్నిని సత్కరించింది. విజయ్ బిన్నితోపాటు అల్లరి నరేశ్, ఇతర టీం మెంబర్లకు జ్ఞాపికను అందజేశారు. ఈ ఫొటోలు నెట్టింట వైరల్ అవుతున్నాయి. విజయ్ బిన్ని చాలా కాలంగా మంచి సక్సెస్ కోసం ఎదురుచూస్తున్న నాగార్జునకు అదిరిపోయే హిట్టు అందించడంతో అక్కినేని అభిమానులు పండుగ చేసుకుంటున్నారు. నా సామి రంగ డిజిటల్ స్ట్రీమింగ్ రైట్స్‌ను పాపులర్ డిజిటల్ ప్లాట్‌ఫాం డిస్నీంహాట్ స్టార్ దక్కించుకుంది. పవన్ కుమార్ సమర్పణలో తెరకెక్కిన ఈ చిత్రానికి ప్రసన్న కుమార్ బెజవాడ కథ అందించగా.. ఆస్కార్స్ విన్నింగ్ మ్యూజిక్ కంపోజర్ ఎంఎం కీరవాణి సంగీతం అందించారు. శ్రీనివాసాసిల్వర్ స్క్రీన్‌బ్యానర్‌పై శ్రీనివాసా చిట్టూరి తెరకెక్కించారు.

## మూవీ లవర్స్‌కు రిపబ్లిక్ డే ట్రీట్.. రేపు ఓటీటీలోకి వస్తున్న 'యానిమల్'

అర్జున్ రెడ్డి ఫేమ్ సందీప్ రెడ్డి వంగా దర్శకత్వంలో వచ్చిన రీసెంట్ బ్లాక్ బస్టర్ 'యానిమల్' . రణబీర్ కపూర్, రష్మిక మంధాన హీరో హీరోయిన్‌లుగా వచ్చిన ఈ చిత్రం డిసెంబర్ 01న ప్రేక్షకులు ముందుకు వచ్చి బాక్సాఫీస్ వద్ద బ్లాక్ బస్టర్ అందుకుంది. ఇప్పటివరకు ఈ సినిమా రూ.900 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఇక థియేటర్ ప్రేక్షకులను అలరించిన ఈ చిత్రం ఓటీటీలోకి ఎప్పుడు వస్తుందా ఎప్పుడెప్పుడు చూద్దామా అంటూ ఫ్యాన్స్ ఎదురుచూస్తుండగా.. వారి నిరీక్షణకు తెరదించుతూ.. గుడ్ న్యూస్ చెప్పారు.ఈ సినిమా రిపబ్లిక్ డే కానుకగా జనవరి 26 నుంచి నెట్‌ఫ్లిక్స్‌లో స్ట్రీమింగ్ అవ్వనున్నట్లు చిత్ర యూనిట్ ప్రకటించింది. హిందీ, తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో స్ట్రీమింగ్‌కు తీసుకురానున్నట్లు తెలిపింది. ఈ సినిమా థియేటర్ వెర్షన్‌లో 3 గంటల 21 నిమిషాలు ఉండగా అదనంగా ఓటీటీ వెర్షన్‌కు 8 నిమిషాలు జత చేస్తున్నట్లు మేకర్స్ తెలిపారు.ఈ సినిమా కథ విషయానికి వస్తే.. విజయ్(రణబీర్‌కపూర్) నాన్న పిచ్చోడు. చిన్నప్పట్నుంచీ తండ్రి అంటే అలవిమాలిన ప్రేమ. నాన్నే అతని ఓ సూపర్‌హీరో. కానీ తండ్రి నుంచి మాత్రం అతను ఆశించిన ప్రేమ దక్కదు. అయినా సరే నాన్నంటే మాత్రం పిచ్చి. తన కుటుంబాన్ని అమితంగా ప్రేమిస్తుంటాడు. తనవాళ్లకు ఏమైనా చిన్న సమస్య వచ్చినా వైల్డ్‌గా రియాక్టవుతుంటాడు. ఆ కారణంచేత తండ్రి కోపానికి గురవుతుంటాడు. ఇంట్లోవాళ్లకు ఇష్టంలేని పెళ్లి చేసుకొని కుటుంబానికి దూరమైన విజయ్, కొన్నాళ్ల తర్వాత భార్యాపిల్లలతో కలిసి తన ఇంటికి చేరుకుంటాడు. అప్పుడే తెలుస్తుంది అతనికి తన తండ్రి ఆపదలో ఉన్నాడని. తన తండ్రిపై జరిగిన హత్యాప్రయత్నం గురించి తెలుసుకొని, దీనికి కారణమైన వాళ్లను వెతికి చంపాలనుకుంటాడు? ఈ ప్రయత్నంలో అతనికి ఎదురైన సమస్యలేంటి? అనుకున్నది ఎలా సాధించాడు? నాన్న ప్రేమను ఎలా పొందాడు? అనేది మిగితా కథ.





## చేతబడి కాన్సెప్ట్‌తో వస్తున్న అజయ్ దేవగన్.. ఆసక్తికరంగా 'సైతాన్' టీజర్




బాలీవుడ్ నటుడు అజయ్ దేవగన్, కోలీవుడ్ నటులు ఆర్ మాధవన్, జ్యోతిక ప్రధాన పాత్రల్లో నటిస్తున్న తాజా చిత్రం 'సైతాన్. ఈ సినిమాకు క్వీన్, సూపర్ 30, గుడ్ బై లాంటి చిత్రాలను తీసిన వికాస్ బెహల్ దర్శకత్వం వహిస్తున్నాడు. ఈ సినిమా మార్చి 08న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇక విడుదలకు ఇంకా నెల రోజులు ఉండటంతో ఇప్పటినుంచే ప్రమోషన్స్ మొదలుపెట్టింది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా.. మంచి రెస్పాన్స్ దక్కించుకుంది.ఇదిలావుంటే తాజాగా ఈ సినిమా నుంచి మేకర్స్ టీజర్ విడుదల చేశారు. ఇక ఈ టీజర్ గమనిస్తే.. బ్లాక్ మ్యాజిక్ ఆధారంగా ఈ సినిమా రానున్నట్లు తెలుస్తుంది. వెకేషన్ కోసం మారుమూల గ్రామానికి వెళ్లిన ఓ కుటుంబం.. అపరిచిత వ్యక్తి కారణంగా చిక్కుల్లో పడుతుంది. అతను ప్రయోగించిన బ్లాక్ మ్యాజిక్ నుంచి ఆ కుటుంబం ఎలా బయటపడింది అనేది అసలు కథ. జియో స్టూడియోస్ సమర్పణలో అజయ్ దేవగన్, జ్యోతి దేశ్‌పాండే, అభిషేక్ పాఠక్ ఈ సినిమాను సంయక్తంగా నిర్మిస్తున్నారు.

## రిలీజ్ డేట్ ఫిక్స్ చేసుకున్న విశాల్ 'రత్నం'

కోలీవుడ్ స్టార్ విశాల్ నటిస్తున్న తాజా చిత్రం 'రత్నం'. ఈ సినిమాకు సింగం చిత్రాల ఫేమ్ హరి దర్శకత్వం వహిస్తుండగా.. ప్రియా భవానీ శంకర్ కథానాయికగా నటిస్తుంది. స్టోన్‌బెంచ్ ఫిల్మ్స్, జీ స్టూడియోస్ సంయుక్తంగా తెరకెక్కిస్తున్న ఈ చిత్రానికి కార్తికేయన్ సంతానం నిర్మాత. రీసెంట్‌గా షూటింగ్ పూర్తి చేసుకున్న ఈ చిత్రం ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనుల్లో బిజీగా ఉంది. ఇప్పటికే ఈ సినిమా నుంచి ఫస్ట్ లుక్ విడుదల చేయగా పూర్తి మాస్ అవతారంలో విశాల్ ఆకట్టుకుంటున్నాడు.





రిపోర్టర్లు కావలెను

తెలంగాణ వీణ

నిజం నిగ్గు తేలుద్దాం..

తెలుగు దినపత్రిక

S9 TV తెలుగు

తెలుగు లో రాయగల సమర్థత ,
సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న
తెలంగాణ వీణ తెలుగు దినపత్రిక
మీకు సరైన వేదిక

అన్ని జిల్లాలు , మండలాలు, నియోజకవర్గాల పరిధిలో
పని చేసేందుకు అవకాశం కలిపిస్తోంది.

వివరాల కొరకు సంప్రదించల్సిన ఫోన్ నెంబర్ లు

email: telanganaveenaofficial@gmail.com
Website: https://telanganaveena.com/

91 90525 22626
91 98485 99616



Published and Printed by Vulloju Srinivas On Behlf of Sri Veena Publications Printed at Telalangana Veena Flat NO: 204 Mythri Apartments, Opp Bsnl Office Ecil,Kapra,Med Responsibble for Selection of News Under The PRB ACT, Phone Number: 040 35668720, RNI Reg N0: TELTEL/12280 Reproduction in Whole or in Part Without Written